


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 11


## అడ్డగోలుగా ...

# అదనపు అంతస్తులు

- సెలవు దినాలలో హడావుడిగా నిర్మిస్తున్న వైనం
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- కొరవడిన జిహెచ్ఎంసి ఉన్నత అధికారుల పర్యవేక్షణ
- యథేచ్ఛగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్లో ఆదనపు అంతస్తులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవి డిగా వెలుస్తున్నా అధికారులు తమకేమి అన్నట్లుగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న నిర్మా ణాలపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు గుప్పు మంటున్నాయి.సిల్ట్ ప్లస్ టు అనుమతులు ఉంటే చాలు పెంట్ హౌస్,అదనపు అంతస్తుల నిర్మాణం చేసుకోవచ్చు.కాప్రా సర్కిల్ పరిధిలో ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతుంది.ఏ బిల్డింగ్ చూసినా సిల్ట్ ప్లస్ టు అనుమతులు పొంది పెంట్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు.ఈ విషయం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా, చర్లపల్లి, ఏఎస్ రావునగర్,

మిగతా 2లో

## కొత్తగా వచ్చిన ఉద్యోగాన్ని

# సర్వీస్ మొత్తం కాపాడుకోవాలి

### నూతన ఇంజనీర్లకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క పిలుపు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి లో నూతనంగా నియమించబడి వివిధ సర్కిళ్లలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు రెండవ బ్యాచ్ కింద ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియాలో జరిగిన ప్రారంభోత్సవంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృా ఎద్ధి శాఖా మాత్యులు శ్రీమతి ధనసరి సీతక్క అన్నారు. ఇంజనీర్లకు అవసరమైన జి.హెచ్.ఎం.సి గవర్నెన్స్, ఆపరేషనల్ ఫ్రేమ్ వర్క్, స్ట్రక్చర్, రెగ్యులేషన్స్, మున్సిపల్ బడ్జెటింగ్, ఫైనాన్సియల్ మేనేజిమెంట్, అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్, అర్బన్ ప్లానింగ్ డెవలప్ మెంట్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ తదితర విషయాలకు సంబంధించిన సిలబస్ ను రూపొందించామని, ఈ సబ్జక్ట్స్ అన్నీ కూడా సీనియర్ ఇంజనీర్లు, ఉన్నతాధికారులు రిటైర్డ్ ప్రొఫెసర్స్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. కాలేజీల నుండి డైరెక్ట్ గా ఉద్యోగం లోని వచ్చారు కాబట్టి అపారమైన భవిష్యత్ ఉంటుంది. వచ్చిన ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మంచి సేవలను అందించాలన్నారు మంత్రి అన్నారు. సమావేశంలో మరొక ముఖ్య అతిథిగా హాజరైన పేదరిక నిర్మూలనా సంస్థ సర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనలో ఇంజనీరింగ్ అధికారుల పాత్ర గణనీయమైనదన్నారు. రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, పేదలకు నిర్మించేగృహ

మిగతా 2లో

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బాధిత మహిళలకు మహిళా కమీషన్ అండగా నిలుస్తుందని,మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని జాతీయ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ బేగంపేట్ టూరిజం ప్లాజాలోని సమగం హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయి (బహిరంగ విచారణ)లో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి,మహిళలు ఏదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మహిళా కమీషన్‌ను మొట్ట మొద ట ఏర్పాటు చేసి,మహిళా బాధితులనుంచి 60 మంది మహిళలనుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని,మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కమీషన్ దేశంలోని అన్ని రాష్ట్రాలనుంచి బాధిత మహిళలనుంచి బాధిత మహిళలనుంచి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని ఆమె తెలిపారు. కమీషన్‌కు మహిళల

మిగతా 2లో

# కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో మహాధర్నా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య, ఇతర కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాల కొరకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ప్రగతి నగర్ లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉదయం ఐదు గంటల నుండి కార్మికులు విధులు బహిష్కరించి నిరవధికంగా మహాధర్నా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ .అశోక్, జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారాలుగా వేతనాలు, అనేక సమస్యల పరిష్కారం కొరకు కమిషనర్ ని కలిసి రెండు పర్యాయములు వినతిపత్రం సమర్పించి సమస్యల పరిష్కారం కొరకు సామరస్యంగా

మిగతా 2లో

# కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**మొదటి పేజి తరువాయి :**చర్చించడం జరిగిందన్నారు. కమిషనర్ వేతనములు ట్రెజరీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆ ప్రక్రియ ఆలస్యం అయినందువలన వేతనాలు సమయానికి ఇవ్వలేకపోయామని చెప్పారన్నారు. ట్రెజరీల నుంచి కాకుండా జనరల్ ఫండ్ నుంచే వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించటం జరిగిందన్నారు. కార్మికుల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారం చేయవలసిన అవసరం కమిషనర్ పై ఉందని తెలియజేశారు. రెండు మాసములుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే జనరల్ ఫండ్ నుంచి ఈరోజే వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో విధులను బహిష్కరించి చెల్లించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కొంతమంది కార్మికులకు పిఎఫ్ ఎంతో కాలంగా కట్టయ్యి వేతనాలు వస్తున్నప్పటికీ గత నాలుగు ఐదు మాసాలుగా పిఎఫ్ సమస్యలను ఎత్తిచూపుతూ వారికి వేతనాలు చెల్లించటం లేదన్నారు. ఇంతకాలం ఏ విధంగా వారికి వేతనాలు చెల్లించారనీ ప్రశ్నించారు. ఇది పచ్చి దుర్మార్గమన్నారు వెంటనే వీరి యొక్క పిఎఫ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేసి వారి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురైనప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారికి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలలో దెబ్బలు తగిలి విధులు నిర్వహించలేని కార్మికులకు ఆ రోజులన్నిటికీ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిహెచ్ఎంసిలో అమలవుతున్న విధంగా పని గంటలు అమలు చేయాలని, మధ్యాహ్నం12 గంటలకల్లా పని బంద్ పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇంతవరకు సక్రమమైన పద్ధతిలో వారాంతపు సెలవులను అమలు చేయట్లేదని, కచ్చితంగా వారాంతపు సెలవులు అమలు చేయాలన్నారు. డ్రైవర్లుగా పని చేస్తున్న కార్మికులకు డ్రైవర్ వేతనం ఇవ్వాలన్నారు. ఎన్నిసార్లు విన్నవించిన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ ఆదేశాలతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నా ఉద్దేశించి డిమాండ్స్ పరిష్కారం కోసం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. వేతనాలు ట్రెజరీ ద్వారా కాకుండా జనరల్ ఫండ్ నుంచి ఇస్తామని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు ఈరోజు సాయంత్రంకి ఒక నెల వేతనం వేస్తామని లేనిపక్షంలో మే రెండవ తేదీ రెండు మాసాలు పెండింగ్ వేతనం కార్మికుల అకౌంట్స్ లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారం పది రోజుల్లో కార్మికులకు ఐడి కార్డ్స తయారుచేసి ఇస్తామన్నారు. మిగిలిన అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులతో చర్చించి రెండో తేదీ కల్లా రెండు నెలల వేతనం ఇవ్వకుంటే మరల మూడవ తేదీ నుంచి విధులు బహిష్కరించి కార్మికులందరూ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు యేసు రత్నం, జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, మున్సిపల్ రంగం నాయకులు హరినాథ్, మండల నాయకులు పి శ్రీనివాస్ ధర్నాలో పాల్గొని వారి యొక్క సంఘీభావం తెలియజేశారు. ధర్నా ఉద్దేశించి ప్రగతినగర్ మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ బి వెంకట రామయ్య, సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటరాజ్యం వారి యొక్క సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి పెంటయ్య నాయకులు నరసింహ, శ్రీను, నరసమ్మ, పుష్పమ్మ, నారాయణ, మనీ, మహిపాల్, వెంకన్న, మద్దిలేటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

### రోగులకు పండ్లు పంపిణీ



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయాలు, సౌకర్యాలను అక్కడి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులు అందరికి ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, బికె శ్రీనివాస్, సంపత్ గౌడ్,నాగేష్, పోతుల వినోద్ యాదవ్ , పిట్టల నాగరాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలనకు నిదర్శనం ప్రజా వాణి కార్యక్రమం: జగదీశ్వర్ గౌడ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివస్తున్నారని, అధికారులు సత్వరమే సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి , హాఫీజ్ పెట్, మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృాఎష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులపై జీఎం, డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశా నిర్ధేశంలో అధికారులు అభివృాఎద్ధి, సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. వేసవి కాలాన్ని దృాఎష్టిలో పెట్టుకొని ప్రజాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, బస్తీలలో కొంత భాగం డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృాఎష్ణ, రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్ కోరారు.సోమవారం గచ్చిబౌలి చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద వారు మేడే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృాఎష్ణ, రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్ మాట్లాడుతూ మే 1న 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే పోరాట స్ఫూర్తితో ఆనాడు చికాగో నగరంలో1889 మే1 జరిగిన కార్మిక వర్గ పోరాటంలో 8 గంటల పని దినం ఉండాలని వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ఈ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆ ప్రాణ తర్పంలో వచ్చిన జెండానే ఎర్రజెండా కనుక ప్రపంచం మొత్తం మే 1న కార్మికుల పండుగ జరుపుకుంటున్నారని, మన దేశంలో కార్మిక వర్గం కూడా మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బాలు, సాంబ, వీరేష్, సంతోష్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా ...అదనపు అంతస్తులు

**మొదటి పేజి తరువాయి :** హెచ్బీ కాలనీ డివిజన్లోని పలు కాలనీల్లో ఇదే తంతు నడుస్తోంది. పద్మశాలి టౌన్ షిప్, ఈసీనగర్, విద్యామారుతీనగర్ తో పాటు పలు కాలనీల్లో సిల్ట్ ప్లస్ టు అనుమతులు తీసుకుని అదనంగా మరో అంతస్తు, పెంట్ హౌజ్ నిర్మాణాలు సాగిస్తున్నారు.ఇందుకు అధికారులు, మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు అధికారుల అండదండల తోపాటు చోట మోట నాయకుల సహాయంతో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరికి వారే అక్రమ నిర్మాణాలను చేపడుతుంటే, నియంత్రించే అధికారులు చూసిచూడనట్లు వ్యవహ రించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఎవరికి వారు పెంట్ హౌస్లను నిర్మించుకుంటూ పోతే మున్సిపల్ కార్యాలయం, అధికారులేందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న అక్రమ నిర్మాణం పై పిర్యాదు చేసిన కా ప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కుషాయిగూడ హనుమాన్ నగర్ కాలనీవాసి కల్లేపల్లి అశోక్ కుమార్ ఆరోపించారు. సర్వే నెంబరు 322,323,354,360 ప్లాట్ నంబరు 23 లో తీసుకున్న అనుమతికి చేపడుతున్న నిర్మాణానికి పొంతన లేదని ఈ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని పలు మార్లు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు డిప్యూటీ సిటీ ప్లానర్ కృాఎష్ణా మోహన్, టీ పి వో రాజేందర్ ల దృాఎష్టికి పలుమార్లు తీసుకెళ్లిన ఫలితం లేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. హైడ్రా కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు అశోక్ కుమార్ తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మొదటి పేజి తరువాయి :**గృహ హింస కేసులు,సైబర్ నేరాలు,ఆన్లైన్ హరాస్మెంట్ కేసులు,చైల్డ్ కస్టడీ కేసులు,లైంగికక వేధింపులు,అత్యాచారాలు మరికొన్ని ఇతర కేసులకుమా కమీషన్ దృష్టికి వచ్చాయన్నారు. కమీషన్ పరిధిలో 2022నుంచి2024వరకు ఉన్నటువంటి కేసుల్లో సత్వరమే 30 కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయంచేయటం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఏక్కడకూడా ఆశ్రద్ధ,నిర్లక్ష్యం చూపకుండా మహిళా కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అన్ని రాష్ట్రాల్లో నెలలో నెలకు నాలుగు సార్లు కమీషన్ బాధిత మహిళలవద్దకు వెళ్లి సత్వర న్యాయంచేసి అండగా నిలుస్తుందని ఆమె చెప్పారు. పెండింగ్ కేసుల అంశాలను నివేదిక రూపంలో సత్వరమే అందించాలని పోలీస్ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్పర్సన్ శారద నేరెళ్ళ,మహిళా సంక్షేమ శాఖ సంచాలకులు క్రాంతి వెస్లీ,అడిషనల్ కమీషన్ ఆఫ్ క్రైమ్స్ విశ్వప్రసాద్,జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,డి.సి.పి. లావణ్య,జిల్లా మహిళా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు,వయో వృద్ధుల శాఖ అధికారి రాజేందర్,జిల్లా బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న,వివిధ శాఖల అధికారులు,మహిళా సంఘాలు,బాధిత మహిళా కుటుంబాలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగా వచ్చిన ఉద్యోగాన్ని

## సర్వీస్ మొత్తం కాపాడుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**నిర్మాణాలతో పాటుగా, స్వయం సంఘాల ద్వారా నిర్మించబోయే ప్రతి భవన నిర్మాణం ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో జరుతాయని, ఒక గురుతరమైన బాధ్యతను నిర్వహించే ఈ పనులన్నీ ఇంజనీరింగ్ అధికారులుగా మీరు నిర్వర్తించాలన్నారు.సమావేశంలో పాల్గొన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇటీవల రికట్ చేసుకున్న ఇంజనీరింగ్ అభ్యర్తులందరికీ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ద్వారా శిక్షణ ఇస్తున్నందుకు తమకు ఆనందంగా ఉందన్నారు.సమావేశంలో సీనియర్ ఫ్యాకల్టీలు డాక్టర్ చంద్రకళ, డాక్టర్ నరేష్, నాగమల్లేశ్వర రావు పాటుగా బ్యాచ్ 2 చెందిన 30 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. వచ్చే వారం నుండి మరొక బ్యాచ్ ప్రారంభిస్తామని అర్గనైజర్ డాక్టర్ నరేష్ తెలిపారు.థ

## ఆది శంకరాచార్య జయంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బైరాముల్ గుడ లోని సువర్ణ భారతీ గో శాల లో ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలు ఆరంభం అయ్యాయి. తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ నేతృాఎత్వం లో ఆరంభం అయిన ఈ పండుగ లో ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ అనంత లక్ష్మి , నోరి నారాయణ మూర్తి , బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి , తా జా మాజీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి, కొచ్చర్ల కోట రవి, కొచ్చర్ల కోట విజయ శార్వాణి, ఇతరులు పాల్గొన్నారు

## క్రిస్టియన్ సోదరుల భారీ శాంతి ర్యాలీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జమ్ము కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి మృతులతో బాటు పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ హైదరాబాద్ లో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు.కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు చెందిన క్రిస్టియన్ సంఘాల ఆధ్వర్యంలో ఈ భారీ శాంతి ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఎడ్వర్డ్ డబ్ల్యు రౌస్, రెవరెండ్ పి. యేసుపాదం ఇతర ముఖ్య నాయకులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ నాయకులు మాట్లాడుతూ.. శాంతి సందేశాన్ని ఆధునిక సమాజంలో వ్యాప్తి చేయడం, మృతుల కుటుంబాలకు భరోసా కల్పించడంతో బాటు ప్రేమ, ఐక్యత కోసం సమాజంలోని ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించామన్నారు. స్థానిక క్రిస్టియన్ నాయకులు రెవరెండ్ కొమ్ము విద్యాసాగర్ , పాస్టర్ మాణిక్యం , తట్టేబావి ఆనంద్ , మధు ,డేవిడ్ , పీఎల్ ప్రసాద్ , యేసురాజు , బిషప్ శామ్సన్ ,జాన్ రిచర్డ్ , జార్జ్, ప్రకాశ్ ,విజయ్ కుమార్ , జైపాల్, సువార్తమ్మ , డాక్టర్ విప్పర్తి పాల్గొని నివాళులర్పించారు..

## ముస్లిం చిన్నారులకు ఉచితంగా ఖత్నా క్యాంప్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలికి చెందిన బీఆర్ఎస్ మైనారిటీ నేత ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆదివారం మౌలాలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచితంగా 'ఖత్నా' క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు ఎస్ ఎం సజ్జాద్ అలీ, యూసఫ్ బేగ్, మొయిన్ అలీ, సయ్యద్ సాదత్ అలీ పాల్గొని ముస్లిం చిన్నారులకు 'సున్తీ' చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మహ్మద్ ఇబ్రహీం అలీ మాట్లాడుతూ..గత 23 సంవత్సరాలుగా తమ తండ్రి దివంగత మహ్మద్ అయూబ్ అలీ ఆధ్వర్యంలో మౌలాలిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే వారమ ని, ఆయన తదనంతరం తాము ఈ కార్య క్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. చిన్నప్పుడే పిల్లలకు 'సున్తీ' చేయించడం తమ ఆచారమన్నారు. అయితే ఇది ఖర్చు తో కూడిన వ్యవహారం కావడంతో పేద ముస్లింలకు ఉపయోగపడేలా తమ తండ్రి అయూబ్ అలీ మౌలాలిలో ఉచిత శిబిరం ఏర్పాటు చేయించి, చిన్నారులకు సున్తీ నిర్వహించే వారని తెలిపారు. ఈ శిబిరాన్ని మౌలాలికి చెందిన ముస్లింలు తమ చిన్నారు లతో అధిక సంఖ్యలో వచ్చి వినియోగించుకు న్నారని ఇబ్రహీం తెలిపారు.

## ప్రపంచ సేఫ్టీ అండ్ హెల్త్ డే ఎట్ వర్క్ కార్యక్రమంలో బి.రాజగోపాల్ రావుకు సత్కారం




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ కర్మాగారాల శాఖ, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సోమవారం ప్రపంచ సేఫ్టీ అండ్ హెల్త్ డే ఎట్ వర్క్ 2025 వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రిటీష్ సేఫ్టీ కౌన్సిల్ నుండి ఇంటర్నేషనల్ సేఫ్టీ అవార్డు 2025 గెలుచుకున్నందుకు జువారి సిమెంట్ లిమిటెడ్ – సీతాపురం వర్క్స్ ను ఫ్యాక్టరీస్ డైరెక్టర్ బి.రాజగోపాల్ రావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ౌ% హెడ్ వర్క్స్ జి.ఎన్.బి.రావును వ్యక్తిగతంగా సత్కరించారు. మైన్స్ ఆటో గ్యారేజీకి చెందిన అబ్దుల్ హాదీ అదే కార్యక్రమంలో సేఫ్టీ పోస్టర్ కాంపిటీషన్ లో రెండవ బహుమతిని అందుకున్నారు. సన్మాన కార్యక్రమంలో ప్లాంట్ హెచ్ ఆర్ హెడ్ పద్మసింగ్ పాటిల్, ప్లాంట్ సేఫ్టీ హెడ్ షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. రెండవ బహుమతిని అందుకున్నారు.

## తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి: కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్, గోకుల్ నగర్, పీటీ సూర్యనగర్ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ గున్నా ల సునీత శేఖర్ యాదవ్ కోరారు. సోమవా రం సైనిక్ పురి జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కార్పొరేటర్, కాలనీవాసులతో వెళ్లి జీఎం సునీల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లికార్జున్, సెక్రటరీ సుధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ప్రతి అమ్మాయి హెచ్‌పీవీ టీకా తీసుకోవాలి : గ్రేస్ క్యాన్సర్ ఫౌండర్

### గర్భాశయ కాన్సర్ నిర్మూలన దిశగా హెచ్‌పీవీ టీకా ఒక కీలకమైన అడుగు : డా. చినబాబు సుంకవల్లి




హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్యాన్సర్‌పై విజయం సాధించేందుకు విద్య, ప్రాథమిక నిర్ధారణ, చికిత్స, పునరావాసం, పరిశోధన ద్వారా కృషి చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ బెంగళూరు ఆధారిత సంస్థ మ్యాక్సిమస్ ఇండియాతో కలిసి, క్యాన్సర్ నిర్మూలన లక్ష్యంగా ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ ప్రయత్నంలో భాగంగా కర్నాటక రాష్ట్రం, దేవనగిరి లోని మయూర్ గ్లోబల్ స్కూల్‌లో ఉచిత హెచ్‌పీవీ టీకాలు మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించింది . ఈ శిబిరంలో 350 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేశారు, అలాగే 200 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. హెచ్‌పీవీ టీకా ద్వారా గర్భాశయ కాన్సర్ సహా హెచ్‌పీవీ సంబంధిత క్యాన్సర్లను గణనీయంగా తగ్గించవచ్చు. టీకా ద్వారా నిర్దిష్ట హెచ్‌పీవీ వైరస్ రకాల నుంచి రక్షణ లభించి, భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో క్యాన్సర్ కేసులు నివారించబడతాయి. ఈ కార్యక్రమం సామూహిక చొరవ ద్వారా క్యాన్సర్‌ను ఎదుర్కోవడం ఎంత ముఖ్యమో ప్రతిపాదించింది. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, మ్యాక్సిమస్ ఇండియా మధ్య జరిగిన ఈ భాగస్వామ్యం, ప్రజారోగ్యానికి చేసిన నిబద్ధతకు ఒక మైలురాయిగా నిలిచింది. ఈ ప్రయత్నం కేవలం అవగాహన పెంచడం మాత్రమే కాకుండా, సమాజాన్ని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములను కూడా చేసింది.

హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో డా. చినబాబు సుంకవల్లి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ స్థాపకుడు, సీనియర్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్, యశోదా ఆసుపత్రుల క్లినికల్ డైరెక్టర్, ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. ప్రతి అమ్మాయి బాల్యంలోనే హెచ్‌పీవీ టీకా తీసుకోవాల్సిందేనన్నారు. మనమందరం కలిసి ఈ రక్షణ కవచాన్ని అందిద్దాం, అని గర్భాశయ క్యాన్సర్ నివారణలో టీకాల పాత్రను ప్రాధాన్యంతో వివరించారు.కర్నటక ప్రభుత్వ అధికారి పి.ఎన్. లోకేశ్ ఆరోగ్య కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంత కీలకమో ప్రస్తావించారు.మ్యాక్సిమస్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు కంట్రీ హెడ్ ప్రవీణ భీమవరపు ముందస్తు జాగ్రత్తల ప్రాధాన్యాన్ని వివరించారు.

ఆరంభంలోనే జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలను ప్రభావితం చేస్తున్న గర్భాశయ కాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా కీలకమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం క్యాన్సర్ లేని భారత్ దిశగా ఒక చిన్న, మొదటి అడుగు కానీ ఎంతో ప్రాధాన్యమైన అడుగు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మ్యాక్సిమస్ ఇండియా భాగస్వామ్యం భవిష్యత్ ఆరోగ్య కార్యక్రమాలకు ఒక ఆదర్శంగా నిలుస్తోంది అని వక్తలు తెలిపారు.

## న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి కొత్తగా 'పేరెంట్' పెంపుడు జంతువుల ఆహారాన్ని మార్కెట్లో ప్రవేశపెట్టింది




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పెంపుడు జంతువుల సంరక్షణ కోసం సమగ్ర పరిష్కారాలను అందిస్తున్న న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి సంస్థ, పెంపుడు జంతువులకు ఆయా వయస్సుల మేరకు ప్రత్యేకంగా రూపొందించిన "పేరెంట్" పేరుతో కొత్త ఆహార ఉత్పత్తిని మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ ఆవిష్కరణ భారతదేశంలో పెరుగుతున్న పెంపుడు జంతువుల సంరక్షణ పరిశ్రమకు కొత్త ప్రమాణాలను నెలకొల్పడంలో న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి యొక్క నిబద్ధతను స్పష్టం చేస్తోంది."పేరెంట్" ఉత్పత్తి శ్రేణిలో "మాతృ మరియు కందులు" ఉత్పత్తులు గర్భధారణ నుండి నాలుగు నెలల వయస్సు వరకూ కుక్కపిల్లలకు అవసరమైన పోషణను అందించేందుకు రూపొందించబడ్డాయి. అలాగే "యువ కుక్కలు" కోసం సమగ్ర పోషణను అందించే అధిక నాణ్యత గల సూత్రాలను తయారు చేశారు. వృద్ధాప్యంలోని కుక్కలకు "వృద్ధ కుక్కలు" అనే పేరుతో సహజ పదార్థాలతో కూడిన, ప్రీ మరియు ప్రొబయోటిక్స్ సమృద్ధిగా ఉండే ప్రత్యేక ఆహారాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి వ్యవస్థాపకుడు మరియు ప్రధాన కార్యనిర్వాహక అధికారి చేరుకూరి ప్రహర్ష మాట్లాడుతూ, "పెంపుడు జంతువులు ఆరోగ్యంగా, సంతోషంగా, దీర్ఘకాలం జీవించేందుకు ప్రపంచాన్ని తీర్చిదిద్దడమే మా లక్ష్యం. వివిధ జీవిత దశలలో పెంపుడు జంతువుల నిర్దిష్ట పోషక అవసరాలను తీర్చే ఉత్పత్తులు భారత్‌లో కొరతగా ఉన్నాయి. మేము దీనిని భర్తీ చేయడానికి నూతన శ్రేణిని ప్రవేశపెట్టాం" అని పేర్కొన్నారు.ప్రస్తుతం న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి ఉత్పత్తులు థాయిలాండ్‌లో ఉన్న ఎఫ్ డి ఏ మరియు జి ఎం పి ప్రమాణాలున్న తయారీ సదుపాయంలో తయారు అవుతున్నాయి. తాము తెలంగాణ రాష్ట్రంలోని వర్గల్ వద్ద నూతన తయారీ సదుపాయాన్ని నెలకొల్పనున్నట్లు, ఆర్థిక సంవత్సరం 2026 నాటికి దాదాపు 84 కోట్ల రూపాయల పెట్టుబడితో సంవత్సరానికి 40,000 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పని చేయనున్నట్లు పేర్కొన్నారు.న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి సహ వ్యవస్థాపకుడు మరియు ప్రధాన సలహాదారు డాక్టర్ వెంకట ధర్మేంద్ర బొప్పన మాట్లాడుతూ, "పెంపుడు జంతువులను కుటుంబ సభ్యుల్లా చూసే ధోరణి భారతదేశంలో వేగంగా పెరుగుతోంది. జీవన దశలన్నిటిలోనూ తగిన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తుల కొరతను పూరించడమే మా లక్ష్యం" అని చెప్పారు.ఇంకా సంస్థ డిజిటల్ అప్లికేషన్ రంగంలోనూ ముందడుగు వేసింది. "పేరెంట్ మూడు వందల అరవై" మరియు "ప్రావెట్" అనే డిజిటల్ అప్లికేషన్లను ప్రారంభించింది. "పేరెంట్ మూడు వందల అరవై" ద్వారా పెంపుడు జంతువుల తల్లిదండ్రులకు ఆరోగ్య నిఘా, టీకాల రికార్డులు, శరీర స్థితి విశ్లేషణ, వెటర్నరీ నిపుణులతో ప్రత్యక్ష సంప్రదింపులు వంటి సేవలు అందిస్తారు. "ప్రావెట్" అప్లికేషన్ ద్వారా వెటర్నరీ వైద్యులకు ఆసుపత్రి నిర్వహణ, పెంపుడు జంతువుల తల్లిదండ్రులతో నిరంతర సంబంధం వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. పశువైద్య నైపుణ్యంలో మునురు బలాన్ని పెంచుకొని, హృదయపూర్వక లక్ష్యంతో న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి సంస్థ భారతదేశ పెంపుడు జంతువుల సంరక్షణ రంగంలో శాశ్వతమైన మార్పును తీసుకురావడానికి సిద్ధమైంది.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE XIX th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.
In
O.S.No. 1610 OF 2025
BETWEEN:
I. Ms. Kongari Swapna, W/o Late Kongari Ashok Kumar, Aged:42 Years, Occ: Pvt Emp 2. Kongari Sri Lasvi, D/o Late Kongari Ashok Kumar, Aged 15 years, Occ: Student rep by P1. ( Being Minor rep by mother P1) Both R/o: H.No:16-11-16/13/4, Flat No: 202, Pothuluri Castle, Saleem nagar, Malakpet, Amberpet, Hyderabad,Telangana-500036
...PLAINTIFFS
AND
1. The Thashildar (M.R.0), Saidabad Mandal Office, Saroornagar, Balaji Nagar, Saroor Nagar West , Saidabad, Hyderabad, Telangana-500059.
2 All Concerned ..DEFENDENTS
To, ALL CONCERNED ,D2
Please take the notice that the above mentioned Plaintiffs have filed OS No. 1610 of 2025 before the Hon'ble XIX Junior Civil Judge , City Civil Court at Hyderabad "SUIT FOR DELCARATION PLAINT FILED UNDER SECTION 26 ORDER VII RULES 1 & 2 CPC: Declaring the plaintiffs 1 and 2 as legal Heirs of the Deceased Late Kongari Ashok Kumar. The above matter stands posted to 09-06-2025, if any person/persons have any claim, interest etc., of whatsoever nature in and over the above said matter, he/ they may appear before the above mentioned Court at 10.30 AM on 09-06-2025 failing which the matter will be heard and decided in your absence holding you responsible for all costs and consequences thereof." Surya Daily News
(BY ORDER OF THE HON'BLE COURT)
ANIL KUMAR YADAV.B, ADVOCATE.,
Off: 11-2-907/908, Habeeb Nagar, Near Bazar Ghat X Road), Nampally, Hyderabad- 500001,T.G.
+91-9141887028, +91-8790100159

# హామీ మేరకు ఏకలవ్య కార్పొరేషన్‌ని ఏర్పాటు చేయాలి

## తెలంగాణ ఎరుకల ప్రజా సమితి నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల జాతి సంక్షేమం కొరకు ఏకలవ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎరుకల ప్రజా సమితి నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలకులు మారిన దశాబ్దాలుగా ఎరుకల జాతి విద్యా, వైద్య ,ఆరోగ్య, రాజకీయ రంగాలలో అభివృా ఎద్ధికి నోచుకోలేదని ఆవేదన చెందారు. ఎరుకల స్థితిగతుల అధ్యయనం కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. 8 లక్షల జనాభాలో 90% ఎరుకల ప్రజలు పందుల పెంపకం ఆధారంగా బ్రతుకుతున్నట్లు తెలిపారు. పందులను శాస్త్రీయ పద్ధతిలో పెంచేందుకు ఐదు ఎకరాల స్థలం కేటాయించి, నిధులు ఇవ్వాలని కోరారు. మహిళలకు రూ. 2500 పెన్షన్ ఇవ్వాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ,రాజీవ్ యువ వికాసంలో తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయించి ఎరుకల జాతి కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎరుకల దైవమైన నాంచారమ్మకు గుడులు కట్టించాలని కోరారు. తమపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. ఏకలవ్యుని పేరిట అవార్డులు అందించడంతోపాటు హైదరాబాదు, ఇతర జిల్లా కేంద్రాలలో ఏకలవ్యుని విగ్రహాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో తాము 33 జిల్లాలు పర్యటించి జిల్లా మండల కేంద్రాలలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ఉపేందర్, ఉపాధ్యక్షుడు మానుపాటి శ్రీనివాస్, తిరుపతి ,సంపత్ ,నడిగడ్డ కుమారస్వామి, రేవెల్లి తిరుపతి ,కెమసారం రాజు, ఉండ్రాల ఎల్లయ్య ,నడిగడ్డ రాజు, మానుపాటి జయశంకర్, శ్రీను, సార్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరామహిళా భవన్‌ను లైబ్రరీ/ఆసుపత్రికి కేటాయించాలి: కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి చౌరస్తాలోని ఇందిరామహిళా భవన్ లో లైబ్రరీ లేదా ఆసుపత్రికి గాని కేటాయించాలని ఆ డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమ వారం ఆయన జీహెచ్ ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గోదుమల రాజు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో ప్రభుత్వ గ్రంథాలయం లేదని గతంలో మల్కాజిగిరి చౌరస్తాలో లైబ్రరీ ఉండ టంతో స్థానికులకు ఎంతో అనువుగా ఉండే దని తెలిపారు. ఇందిరా మహిళభవన్ నిర్మా ణ సమయంలో ఆ లైబ్రరీని ఇక్కడి నుంచి తొలగించడంతో మల్కాజిగిరి ప్రజలు అసౌ కర్యానికి గురవుతున్నారన్నారు. ప్రజల వద్ద లైబ్రరీ సెస్ వసూలు చేస్తున్నప్పటికి లైబ్రరీ ఏర్పాటును పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు. ఇందిరా మహిళాభవన్ లో ఓ భాగం లైబ్రరీకి కేటాయించాలని, అలాగే ఇక్కడే స్టడీ రూమ్ ఏర్పాటు చేస్తే విద్యార్థు లకు ఎంతో ఉపయోగపడుతుందని కార్పొరే టర్ సూచించారు. లైబ్రరీ ఏర్పాటు చేయా లని మల్కాజిగిరి ప్రజలు గత 3 సంవ త్సరా లుగా కోరుతున్నా చర్యలు తీసుకోక పోవ డం శోచనీయమన్నారు. అదే విధంగా మల్కాజిగిరి పిహెచ్ సి ఎక్కడో నేరేడ్ మెట్ లో ఉండటం వల్ల స్థానిక ప్రజలు నష్టపోతు న్నారని, వెంటనే మల్కాజిగిరి డివిజన్ పరిధి లో ఒక భవనాన్ని పిహెచ్ సికు కేటాయించా లని కార్పొరేటర్ కోరారు. మహిళలకు, దివ్యాంగులకు, బ్రాహ్మణులకు, నాయి బ్రాహ్మ ణులకు, స్ట్రీట్ లైట్ సిబ్బందికి, ఎంటమాలజీ వారికి భవనాలు కేటాయించాలని కోరారు. హార్టికల్చర్ విభాగం పని తీరు అధ్వానంగా ఉందని, గ్రీన్ వేస్ట్ ను ఎత్తడం లేదని, పార్క్ లలో ఆట వస్తువులు నాసి రకంగా ఉన్నా యని ఫిర్యాదు చేశారు. వెంటనే నాణ్యమైన వస్తువులతో వాటిని రీప్లేస్ చేయాలని కార్పొ రేటర్ శ్రవణ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బక్క నాగరాజ్, సునీల్ యాదవ్, సోమా శ్రీనివాస్, జై కృష్ణ, రవి, నందుయాదవ్, మురళీగౌడ్, జె.వెంకటేష్, ప్రభుగుప్తా,వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రవాదులకు ధీటైన జవాబు ఇవ్వాలి : అడుసుమిల్లి సుధీర్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని దివ్య శక్తి అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మయూరి నగర్ పరిధిలోని దివ్య శక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన 28 మంది ఆత్మ శాంతి కొరకు కొవ్వొత్తులతో దివ్య శక్తి ప్రాంగణంలో ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాకీ జై, టెర్రరిస్టులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇలాంటి సంఘటనలు మళ్లి జరగకుండా ఉండాలంటే ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కోఆర్డినేటర్ బెనర్జీ, అసోసియేషన్ నివాసితులు భారీగా పాల్గొన్నారు.

# వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కలిసిన కార్పొరేటర్ రావుల శేషగిరి

## –నీటి సమస్య పరిష్కరించాలని ఎండీకి వినతిపత్రం అందజేత

కొంపల్లి, మేజర్న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్లో గత రెండు నెలల నుంచి 15 రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యపై స్థానిక డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి సోమవారం ఖైరతాబాద్లోని హెచ్ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్బీ ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్రెడ్డిని కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరిగేలా చూడాలని, అదేవిధంగా మోడీ బిల్డర్స్, వోక్షిత్ ఎన్క్లేవ్, బాలాజీ లేఔట్లో డ్రైనేజీ పనులు పెండింగ్ ఉన్న సందర్భంగా వాటికి నిధులు సాంక్షన్ చేయాలని ఎండీని కోరడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. అలాగే ఐడీపీఎల్ ప్రజావాణిలో కూడా అధికారులను కాలనీ వాసులతో కలిసి నీటి సమస్యపై, డ్రైనేజీ సమస్యపై గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి వినతిపత్రం అందజేశారు. అందుకు జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.




## ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడి హేయమైన చర్య




కాప్రా, మేజర్ న్యూస్: కాశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడి హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం బాధ్యుడు మందుముల పరమేశ్వర్రెడ్డి అన్నారు.. ఉగ్ర మూఖల దాడిలో మృ ఎతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కాప్రాలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మందుము ల పరమేశ్వర రెడ్డి ఉగ్రవా దుల దాడిని ఖండించారు. మృఎతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉగ్ర మూఖల దాడిలో అమాయకులు మృఎతి చెందారన్నారు. మృఎతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దొంగ దెబ్బ తీసిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ సాషు, టిల్లు యాదవ్,మాజీ కార్పొరేటర్ ధనపాల్ రెడ్డి, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సీ సెల్ పత్తి కుమార్, యువజన కాంగ్రెస్ కాప్రా అధ్యక్షుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# పెద్ద వయసులోనూ టీకాలు అవసరమే!

## అన్ని వయసుల వారికీ ఇవి ఉపయుక్తం, కామినేని ఆస్పత్రి వైద్యుల సూచన




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): టీకాలు వేయించుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ అవసరమేనని,పిల్లలకు చిన్నతనంలో వేయించినా ..తర్వాత పెద్ద వయసులో కూడా కొన్ని రకాల టీకాలు వేయించుకోవాల్సి ఉంటుందని కామినేని ఆస్పత్రి వైద్యనిపుణులు చెప్పారు. ప్రధానంగా కొవిడ్ తర్వాతి కాలంలో అనేక రకాల ఇన్ఫెక్షన్లు, వాటిలోనూ కొత్త కొత్త రకాలు వస్తున్నాయని, అందువల్ల వాటన్నింటి నుంచి దీర్ఘకాలంలో రక్షణ పొందాలంటే తప్పనిసరిగా కొన్ని రకాల టీకాలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 24 నుంచి 31 వరకు అంతర్జాతీయ టీకాల వారోత్సవం సందర్భం గా ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్,విభాగాధిపతి డాక్టర్ ఎం. స్వామి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు,కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ పటేల్ విలేఖరులతో మాట్లాడారు. డాక్టర్ స్వామి మాట్లాడుతూ,పిల్లలకే కాదు ..పెద్దలకూ టీకాలు వేయించుకోవడం అవసరమే. ముఖ్యంగా కొవిడ్–19 వచ్చినప్పటి నుంచి పెద్దవారికి టీకాల ప్రాధాన్యం గురించి కొద్దిగా అవగాహన వస్తోంది.అయితే, టీకాలు వేయించుకోవడం వల్ల తమకు సమస్యలు వచ్చాయని చెప్పేవారూ లేకపోలేరు. సాధారణం గా ఇలా కేవలం టీకా తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యా రాదు.అప్పటికే వారికి ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే, ఒక్కోసారి అవి బయటపడేం దుకు అవకాశం ఉంటుంది. అంతేతప్ప ఈ టీకా వేసుకోవడం వల్ల వేరే సమస్య వచ్చిందని అనుకోవడం పొరపాటు. ప్రస్తుత తరుణంలో అనేక కొత్తరకాల ఇన్ఫెక్షన్లు,సమస్యలు వస్తున్నాయి. అలాగే జీవనశైలి వ్యాధుల వల్ల కొందరిలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. అలాంటప్పుడు కూడా ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదం ఎక్కువ అవుతుంది. దీన్ని దృఎష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ వైద్యుల వద్దకు వెళ్లి, టీకాలపై అవగాహన పొంది, తమకు ఏవేం అవసరమో అవన్నీ కాలానుగుణంగా తీసుకోవాలని సూచించారు. డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ,★ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేటప్పుడు ఆయా విశ్వవిద్యాలయాలు కొన్ని టీకాలు తప్పనిసరిగా తీసుకుని ఉండాలని చెబుతాయి. అలాంటప్పుడు కొంతమంది విద్యార్థులు మా వద్దకు వచ్చి అడుగుతున్నారు.అవసరమైతే వారి తల్లిదండ్రుల ను కూడా తీసుకురావాలని చెప్పి.. చిన్నతనంలో ఏవేం టీకాలు వేయించారో కనుక్కుంటాం. దాన్ని బట్టి వారికి ఏవేం అవసరమో చెబుతాం. విదేశాలకు వెళ్లేవారికి ప్రధానంగా జపనీస్ ఎన్సెఫలైటిస్, మెనింగోకోకల్ టీకాలు ఇస్తారు. అవికాక చిన్నతనంలో ఎప్పుడైనా హెపటైటిస్ టీకాలు తీసుకుంటే వాటి తేదీలు అడుగుతారు. ఒకవేళ తెలియకపోతే అప్పుడు మళ్లీ వేయించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు మాత్రమే కాక, అన్ని వయసుల వారికీ రోగనిరోధక శక్తి అత్యవసరం. మన శరీరంలో సహజంగా ఉండాల్సినంత లేనప్పుడు, లేదా దానికి మించి కొత్త వ్యాధులు వచ్చినప్పుడు వాటిని నిరోధించడా నికే ఈ టీకాలు ఇస్తాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో,డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర,డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్ పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి...,పుస్తె మెట్టెలు,పట్టు చీర బహుకరించిన 'పిట్టల నాగరాజు'

### ప్రతి ఒక్కరూ పేదలకు సహాయపడాలి : మైనంపల్లి హనుమంతరావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ మానవత్వ దృక్పధంతో పేదలకు సహాయపడాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథపురంకు చెందిన వజ్రమ్మ పోచయ్యలు పేద కుటుంబానికి చెందిన వారు. కాగా వీరి కుమార్తె రవళి వివాహం మే 1న జరగనుంది. వీరి ధీనస్థితిని తెలుసుకున్న వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మైనంపల్లి హన్మంతరావు వీరాభిమాని పిట్టల నాగరాజు స్పందించారు. తన వంతుగా పుస్తె,మెట్టెలు, పట్టుచీరను ఆ యువతికి పెళ్లి కానుకగా అందజేశారు. కొంపల్లి లోని మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఆయన చేతుల మీదుగా పెళ్లికానుకను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు పిట్టల నాగరాజును, మైనంపల్లి హన్మంత రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో పేదలకు సహాయ పడా లని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు పిట్టల నాగరాజు మాట్లాడుతూ.. పేదలకు సహాయ పడటంలో ఎల్లవేళలా తాను ముందుంటానన్నారు. ఒక పేదింట్లో అమ్మాయి పెళ్లి చేయడం అంటే ఎంతో కష్టమన్నారు. యువతి పెళ్లిలో అతి ముఖ్యమైన వాటిలో ఒకటైనవి పుస్తె మెట్టలు, పెళ్లి చీర, అలాంటి వాటిని మేనమామగా ఓ పేద కుటుంబానికిచ్చే అదృష్టాన్ని ఆ దేవుడు నాకు కలిగించినందుకు సదా ఆయనకు కృతజ్ఞుడై ఉంటా న న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజిగిరి ఇన్ ఛార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు టి. వెంకటేష్ యాదవ్, వినాయ క్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యు లు పాల్గొన్నారు.

## చంపాపేట్ డివిజన్‌లో ఉగ్ర దాడి నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ దుర్గా భవని నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ దుర్గ భవాని నగర్ నుండి చంపాపేట్ చౌరస్తా వరకు చేపట్టి మృతులకు నివాళులు తెలిపారు.ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన భయంకరమైన తీవ్రవాద దాడి తీవ్ర వేదనను గురిచేసిందని తెలిపారు.ఈ పిరికిపంద చర్య ఆమోదయోగ్యం కాదని తెలిపారు.ఒక వర్గం పేరు అడిగి దాడి చేయడానికి సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కాశ్మీర్ సంస్కృతిని కాపాడేందుకు మోదీ చేస్తున్న ప్రయత్నం అడ్డుకునేందుకు తీవ్ర కుట్ర చేసిందని తెలిపారు. ఉగ్రవాద చర్యలను మానుకోకపోతే ప్రపంచ దేశాలు పాక్ ను ఉగ్రదేశంగా ప్రకటించడం ఖాయం అని తెలిపారు. ఈ ఉగ్రవాద దాడిలో మరణించిన 28 మంది నివాళులర్పిస్తున్నామని తెలిపారు.

# 30న జరిగే హోమియో ఫెస్ట్‌ను విజయవంతం చేయండి

**- డాక్టర్ శ్యామ్యూల్ హానీమూన్ 270వ జయంతి సందర్భంగా - ఖైరతాబాద్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో నిర్వహణ**

**- హోమియోపతి క్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధుల వెల్లడి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హోమియో వైద్య విద్యార్థుల్లో క్లినికల్ సామర్థ్యాలతో పాటు సృజనాత్మక శక్తిని, పోటీ తత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా హోమియో ఫెస్ట్ ను నిర్వహిస్తున్నామని హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎంఏటి ) ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ దుర్గాప్రసాద్ రావు లు మాట్లాడారు. ఈనెల 30న ఖైరతాబాద్ లోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హోమియో ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేఎన్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పివి నందకుమార్ రెడ్డి మరియు సిబిఐ మాజీ ఉపసంచాలకులు జేడీ లక్ష్మీనారాయణ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ హోమియో వైద్యుడు, పూర్వ హోమియో అదనపు సంచాలకులు జనార్దన్ రెడ్డి హోమియోపతిక్ రెమెడీస్ సెలెక్ట్ చేసే అంశంపై ప్రసంగిస్తారని అన్నారు. అనంతరం ఇండోర్ కు చెందిన ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ వైభవ్ జైన్ ఆగ్రో హోమియోపతి పై డాక్టర్ ఎం రామయ్య స్మారక ఉపన్యాసం చేయనున్నట్లు చెప్పారు. ముగింపు కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి మరియు ప్రముఖ సినీ దర్శకుడు, రైటర్, నిర్మాత మారుతి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. చివరగా హోమియోపతి వైద్యుడు, పూర్వ హోమియో అదనపు సంచాలకులు డాక్టర్ శివశంకర్ కోనపురెడ్డికి ప్రత్యేక సన్మానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ సెషన్స్, పోస్టర్ ప్రజెంటేషన్, రీల్స్ ,లైవ్ మెటీరియా మెడిక, స్లోగన్లు మరియు క్విజ్ పోటీలకు రాష్ట్రంలోని అన్ని హోమియో వైద్య కళాశాలల విద్యార్థులు పాల్గొంటున్నారని వెల్లడించారు. విజేతలకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బీహెచ్ఎంఎస్ ఫైనల్ ఇయర్ టాపర్లకు డాక్టర్ హానీమూన్ అవార్డు హెచ్ఎంఏటి తరపున అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్ ను గౌరవ అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు, ఫ్యాకల్టీ ,హోమియో ప్రాక్టీషనర్లు, హెచ్ఎంఏటి గవర్నమెంట్ కౌన్సిల్ సభ్యులు ,హోమియో అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని వెల్లడించారు. చివరగా హోమియో ఫెస్ట్ కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డాక్టర్ వేణుగోపాల్ గౌరీ, డాక్టర్ గౌతమ్ రాళ్ల బండి, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ మధు వారణాసి, డాక్టర్ కె ఎస్ గుప్తా, డాక్టర్ ఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు



## గోల్డన్ జూబ్లీ ఐకాన్ అవార్డుల ప్రదానం..




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : వ్యవస్థాపకులు, అధ్యక్షులు కళాసామ్రాట్ పొత్తూరి రంగారావు ఆధ్వర్యంలో కళాదర్బార్ వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.పలువురు సినీప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. గోల్డన్ జూబ్లీ ఐకాన్ అవార్డులను ప్రదానం చేసారు. స్వాతి సోమనాథ్,తల్లూరి నాగరాజు,ప్రాసమణి ఈ అవార్డులను అందుకున్నారు.గోల్డెన్ మెలోడీ సాంగ్స్ ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించారు.బాబుమోహన్,సాయికుమార్, ఆలీ తదితర సినీ హీరోలకు పురస్కారాలను ప్రదానం చేసారు.

### యాదవ్‌లు విద్య,ఉద్యోగ,ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలి

**చలకాని వెంకట్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు**



కాప్రా, మేజర్ న్యూస్: యాదవ్ కుల సోదరులు విద్య,ఉద్యోగ,ఆర్థిక, రాజకీయ రంగాలలో మరింతగా రాణించాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. సోమవారం యాదవ విద్యా వంతుల వేదిక సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో యాదవుల పాత్ర అనే అంశంపై ఇష్టాగోష్టి నిర్వహించారు.ఈ సమావేశంలో యాదవుల అభివృద్ధి కొరకై చేపట్టాల్సిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడు తూ.. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, సమకాలీన రాజకీయాల గురించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని, అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.అనంతరం డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... దేశ చరిత్రలో యాదవ కులస్తుల సంస్కృతికి,చరిత్రకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఈ సమావేశంలో పలువురు యాదవ సంఘం నాయకులు, విద్యావేత్తలు,మేధావులు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్, డాక్టర్ బండారు పాండు రంగారావు, వైఎస్ ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి యాదవ్, డాక్టర్ బండారు పాండురంగారావు యాదవ్, జిల్లా అధ్యక్షులు తోకల రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల గట్టు నాగయ్య యాదవ్, ఆవుల వెంకటేష్ యాదవ్, శివకుమార్ యాదవ్, సురేష్ యాదవ్,బాలకృష్ణ యాదవ్, యాదవ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద వికలాంగురాలికి ఆర్టిఫిషల్ కాలు అందజేత

**భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల సేవా సంస్థ తన వంతు సహాయం**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పుట్టుకతో వికలాంగురాలైన ఓ గృహిణి భర్త చనిపోతే ఇద్దరు పిల్లలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసు కేంద్రా ట్రస్ట్ సేవా సంస్థ తన వంతు సహాయం చేయడానికి ముదుకు వచ్చింది. సోమవారం విశాఖపట్నంకు చెందిన కె నాగమణికి పుట్టుకతో ఒక కాలు చిన్నగా ఉండడంతో వికలాంగురాలిగా ఇబ్బంది పడకుండా ఆర్టిఫిషల్ కాలును తయారు చేయించిన భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసు కేంద్రా ట్రస్ట్ సేవా సంస్థ బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ భర్త చనిపోతే ఇద్దరు పిల్లలతో వికలాంగురాలు ఇబ్బంది పడుతుందని తమ దృష్టికి రావడంతో తమ వంతు సహాయం చేయడానికి ఆర్టిఫిషల్ కాలును తయారు చేయించి బాధితురాలికి అందిస్తున్నామన్నారు. నిరుపేద కుటుంబంలో కొట్టుమిట్టాడుతున్న బాధితురాలికి ఆర్థిక సహాయం చేయడానికి ఎవరైనా ముందుకు రావాలని, ఇద్దరు పిల్లల చదువు విషయంలో కూడా దాతలు ముందుకు వస్తే సహాయం చేసిన వారవుతారన్నారు. వికలాంగురాలు నాగమణి మాట్లాడుతూ తనకు ఆర్టిఫిషల్ కాలును అందజేసిన భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసు కేంద్రా ట్రస్ట్ సేవా సంస్థ నిర్వాహకులు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పిల్లల చదువు నిమిత్తం ఎవరైనా దాతలు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తన భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరేందర్, మధు,స్వామి,రఘు,కిరణ్ గుత్తికొండ, మెరుగు శివక్రిష్ణ, నాగరాజు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఇన్నోవేషన్ విజేతలను ప్రకటించిన బోయింగ్

## ఇన్నోవేషన్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిల్డ్) ప్రోగ్రామ్ విజేతలుగా ఏడు జట్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్: యూనివర్సిటీ విద్యార్థులు,ప్రాథమిక దశలో ఉన్న స్టార్టప్ వాణిజ్య వేత్తలతో కూడిన ఏడు బృాఎందాలు బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్షిప్ డెవలప్మెంట్ (బిల్డ్) పోటీ నాలుగో ఎడిషన్ 2024-25లో విజేతలుగా నిలిచినట్లు బోయింగ్ సంస్థ ప్రకటించింది. థ్రస్ట్ వర్క్స్ డైనెటిక్స్, నెక్సస్ పవర్,ఎక్స్ ట్రీవ్ ఇన్నోవేషన్స్,క్వాలివన్ టెక్నాలజీ స్, రాఫా బయోనిక్స్, హైప్రిక్స్ ఏవియేషన్, త్రిశూల్ స్పేస్ జట్లు విజేతలుగా నిలిచాయి.ఈ విజేతలకు రాబోయే కొన్ని నెలల్లో బోయింగ్ సంబంధిత ఇన్క్యుబేటర్ మద్దతు ఇస్తారు,మార్కెట్-సిద్ధంగా ఆచరణీయమైన వ్యాపార పరిష్కారాలుగా అభివృాఎద్ధి చేయడంలో సహాయపడతారు. ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్నాలజీ, సోషల్ ఇంపాక్ట్, సస్టెయినబిలిటీ రంగాల్లో తమ ఆలోచనలను స్పాన్సర్ చేసే ఈ విజేత జట్లకు రూ.10 లక్షల ఆర్థిక గ్రాంట్ లభిస్తుంది. కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ డిజిటల్ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ డేటా అనలిటిక్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డానా డేసీ,దక్షిణాసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే ,ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్ (బీఐఈటీసీ) వైస్ ప్రెసిడెంట్, ఎండి, బోయింగ్ ఇండియా చీఫ్ ఇంజినీర్ స్టాసీ సిర్, బెంగళూరు లోని బిఐఇటిసి క్యాంపస్ లో జరిగిన ఫినాలేకు ఇతర బోయింగ్ గ్లోబల్ ఇండియా నాయకులు బోయింగ్ ఇన్క్యుబేటర్ భాగస్వాములు హాజరయ్యారు.ఈ సందర్భంగా బోయింగ్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మాట్లాడుతూ,బిల్డ్ మన దేశంలో అభివృాఎద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థ ఆకాంక్షలను ప్రతిబింబించే వేదికగా అభివృాఎద్ధి చెందింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, స్టార్టప్లను ప్రోత్సహించడం ద్వారా, నిజమైన వ్యాపార సమస్యలకు పరిష్కారాలను సృాఎష్టించడానికి మార్గదర్శకత్వం,వనరులను అందిస్తోంది. విజేతల కు అభినందనలు తెలిపారు.కీలక పాత్ర పోషించిన ఇన్క్యుబేటర్ భాగస్వాములు, పరిశ్రమ వాటాదారులకు ధన్యవాదాలు తెలిపారు. బిల్డ్ తన నాలుగో ఎడిషన్లో ఏడుగురు ఇన్క్యుబేటర్ల తో భాగస్వామ్యం కొనసాగిస్తోంది. వారు సొసైటీ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ ఐఐటీ ముంబై, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ ఐఐటి ఢిల్లీ, ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ సెంటర్ - ఐఐటి గాంధీనగర్, ఐఐటి మద్రాస్ ఇంక్యుబేషన్ సెల్, ఫౌండేషన్ ఫర్ సైన్స్ ఇన్నోవేషన్ అండ్ డెవలప్మెంట్ - ఐఐఎస్సీ బెంగళూరు, టి-హబ్ హైదరాబాద్, - కేఐఐటీ భువనేశ్వర్- టెక్నాలజీ అండ్ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, టెక్నాలజీ స్టార్టప్స్, సోషల్ ఇంపాక్ట్, సస్టెయినబిలిటీ రంగాల్లోని ఐడియాలను సమర్పించడానికి దేశవ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానించారు. బీఐఈటీసీ వీపీ, ఎండీ, బోయింగ్ ఇండియా చీఫ్ ఇంజినీర్ స్టాసీ సైర్ మాట్లాడుతూ, బిల్డ్ అనేది బోయింగ్ నాలెడ్జ్ పూల్ , ఆలోచనలతో పరిష్కారాలుగా బోయింగ్ ఇంజనీర్లు,సాంకేతిక నిపుణులతో మాట్లాడతారు. ఇది ప్రారంభ దశ భావనలను ఆచరణీయమైన పరిష్కారాలుగా మార్చడంలో సహాయపడు తుందని తెలిపారు .హొరైజాన్ ఎక్స్ ఇండియా ఇన్నోవేషన్ ఛాలెంజ్, యాక్సిలరేటెడ్ ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్స్ అప్రెంటిస్ షిప్, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) లతో కొనసాగుతున్న నేషనల్ ఏరోమోడలింగ్ కాంపిటీషన్ లాంటి ఇతర కార్యక్రమాల ద్వారా బోయింగ్ ఇండియా దేశంలో నైపుణ్యాభివృా ఎద్ధి, సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇస్తోంది.

# ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పహల్గామ్ ఉగ్ర దాడులలో మరణించిన వారికి అండగా విటల్ వాడి, మేల్కోటి పార్కులో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ రావు ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్ హాజరై వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. రామన్ గౌడ్ ఈ సందర్భంగా మైకు పట్టి.. నినాదాలు చేస్తూ ఉగ్రవాదులపై విరుచుకుపడ్డారు ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో భూమి మీద లేకుండా నిర్మూలించాలని ధ్వజమెత్తారు. ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలని, పహల్గామ్ ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబాలకు యావద్దేశం అండగా నిలవాలని అన్నారు. ఉగ్రవాదానికి ఏ దేశం అండగా నిలిచిన తన వేలుతో తన కన్నెపొడుచుకున్నట్లు అవుతుందని తెలిపారు. ఈ విషయంలో దేశమంతా కుల, మత భేదం లేకుండా ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను తయారు చేస్తున్న పాకిస్తాన్ కు ప్రపంచ దేశాలు ఏకమై బుద్ధి చెప్పాలని అన్నారు. భారతదేశం శాంతి కాముక దేశమని నాటి మాజీ ప్రధాని నెహ్రూ కాలంలోనే నిరూపతమైందన్నారు. దానిని అలుసుగా తీసుకొని పాకిస్తాన్ మన



దేశాన్ని ఇబ్బంది పెడతామంటే చూస్తూ సహించమని ఆయన హెచ్చరించారు. ఈ ర్యాలీలో వాకర్ సభ్యులు నరసింహారెడ్డి ,భరద్వాజ్, వినోద్ గౌడ్ ,రమేష్ యాదవ్, అశోక్ పలార్, రవి ,గిరిరాజ్ ,పూర్ణచందర్, అక్షిత్ జైస్వాల్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# భద్రత దృష్ట్యా చర్లపల్లి రైల్వే టర్మినల్‌ను తనిఖీ చేసిన ఆర్‌పీఎఫ్ అధికారులు



కాప్రా, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో దాడులు జరిగిన నేపథ్యంలో భద్రత దృాఎష్ట్యా సోమవారం రైల్వే ఆర్ పిఎఫ్ అధికారులు చర్లపల్లి రైల్వే స్టేషన్ లో తనిఖీలు నిర్వహించారు. రెడ్ అలర్ట్ లో భాగంగా ఆర్ పి ఎఫ్ సిఐ ఆర్కే మీనా, ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వెయిటింగ్ హాల్, ప్లాట్ ఫారాలు, పార్సిల్ ఆఫీస్, రైళ్లతో సహా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఎటువంటి పేలుడు ఇతర వస్తువులు కనుగొనబడలేదని అధికారులు తెలిపారు.

# పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ

## ఉగ్రదాడికి నిరసన వ్యక్తం చేసిన అంబర్‌పేట్ ఎంసిహెచ్ కాలనీవాసులు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): అంబర్పేట లోని ఎం సి హెచ్ కాలనీ లో ఆదివారం రోజు పెద్ద ఎత్తున కాలనీవాసులు కొవ్వొత్తులను వెలిగించి పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదిస్తూ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పద్మ పాండురంగం మాట్లాడుతూ... పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రముఖలను అంతమొందించాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఉగ్రదాడిలో అమరులైన 27 మంది ఆత్మలకు శాంతి చేకూరే విధంగా భారత్ సర్కార్ ఉగ్రవాదులను



అంతమొందించాలని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు భారతదేశంలో పలు ప్రాంతాల్లో జరుగుతూ ఉన్నాయి అదేవిధంగా ఈసారి మతం పేరుతో కొత్త జంటని మతం అడిగి కాల్చి చంపారని . భార్య కళ్ళ ముందే భర్తనీ చంపడం చాలా విషాదకరమన్నారు. భార్య నన్ను కూడా చంపమని ఉగ్రవాదులను ప్రశ్నిస్తే, నువ్వు వెళ్లి మోడీకి చెప్పాలని వారు నినాదం చేస్తూ వెళ్లారు. భార్య శవం దగ్గర కూర్చుని కన్నీరు మున్నీరయింది అది చూస్తున్న యావత్ భారత్ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పాకిస్తానీ ఉగ్రదాడి తిరిగి జరుగుద్దని దానికి మన కేంద్ర ప్రభుత్వం గట్టిగా బుద్ధి చెప్పాలని భారత ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# పదోన్నతి దురాశతో నిరాధార ఆరోపణలు

## - అర్చీస్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ జరీనా పర్వీన్

హైదరాబాద్, మేజర్ న్యూస్: పదోన్నతి దురాశతో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అర్చీస్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ జరీనా పర్వీన్ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు ఒక ప్రకటన విడుదల చేశారు. డిప్యూటీ డైరెక్టర్ మహేష్ రెడ్డి కేవలం పదోన్నతి కోసం తప్పుడు సమాచారం మీడియాకు ఇవ్వడం ద్వారా ఈ శాఖ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ రికార్డులను వక్ఫ్ బోర్డుకు అందజేసినట్లు ఆయన పుకార్లు సృా ఎష్టించారన్నారు. వాస్తవానికి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వ కార్యదర్శి సూచనల ప్రకారం.. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు టైటిల్ డాక్యుమెంట్లను సెంట్రల్ వక్ఫ్ పోర్టల్లో అప్లోడ్ చేయాలన్నారు. న్యూఢిల్లీలోని నూర్ మైక్రోఫిల్మ్ ఇంటర్నేషనల్ సెంటర్ (ఎన్ఎంఐసీ) గురించి రాష్ట్ర ఆర్కైవ్స్ పాత పర్షియన్ రికార్డులను కాపాడటానికి, విదేశాంగ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన తర్వాత సంతకం చేసిన ఒక అవగాహన ఒప్పందం కింద ఇది పని చేస్తుందన్నారు. అరుదైన మాన్యుస్క్రిప్ట్లు, పుస్తకాలను సంరక్షించడానికి ఎన్ఎంఐసీ ప్రస్తుతం తెలంగాణ హెరిటేజ్ డిపార్ట్మెంట్తో ఒక అవగాహన ఒప్పందం కింద పని చేస్తుందన్నారు. తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ భారతదేశంలోని ప్రముఖ ఆర్కైవ్స్ సంస్థలలో ఒకటన్నారు. దీని కింద 43 మిలియన్ల పత్రాలు, 80 శాతం రికార్డులు పర్షియన్, ఉర్దూ భాషలలో ఉన్నాయన్నారు. 2014లో తెలంగాణ విభజన తర్వాత ఈ శాఖకు గత పదేళ్లుగా డైరెక్టర్ పదవికి అర్హత కలిగిన అభ్యర్థి లేరన్నారు. దీంతో ఈ పదవిలో కొనసాగించిందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ పదవి ఆంధ్రప్రదేశ్కు వెళ్లిందన్నారు. తెలంగాణ ఆర్కైవ్స్కు 2021 వరకు డిప్యూటీ డైరెక్టర్ పదవి లేదన్నారు. డైరెక్టర్ ఆర్కైవ్స్ ఒప్పించడంతో 2021లో డిప్యూటీ డైరెక్టర్ పదవిని సృాఎష్టించారన్నారు. మహేష్ రెడ్డి ఈ పదవికి పదోన్నతి పొందారన్నారు. గత సంవత్సరం 2024లో ఆయన మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేశారన్నారు. గతంలో సీనియర్ ఐఏఎస్ అధికారులను మాత్రమే ఆర్కైవ్స్ కమిషనర్గా నియమించేవారన్నారు. గతంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ను డైరెక్టర్గా నియమించలేదని తెలిపారు. డాక్టర్ పర్వీన్ పదోన్నతి చరిత్ర, పర్షియన్ భాషలో ఆమె పీహెచ్డీ, ఆమె విస్తృాఎతమైన ప్రచురణల ఆధారంగా జరిగింది. పరిశోధనా సంస్థగా స్టేట్ ఆర్కైవ్స్కు విద్యా నైపుణ్యం కలిగిన డైరెక్టర్ అవసరం. స్టేట్ ఆర్కైవ్స్ ఏ ఇతర ప్రభుత్వ శాఖ లాంటిది కాదు. ఇది పరిశోధనా సంస్థ కాబట్టి ఐఏఎస్ లేదా పీహెచ్డీ అర్హత కలిగిన అధికారిని డైరెక్టర్గా పదోన్నతి పొందవచ్చు, నియమించవచ్చు. ఆమె గత పదేళ్లుగా ఈ విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించింది, ఎవరూ ఈ పదవికి అర్హులు కారు, ఆమె అంకితభావం, కృాఎషికి ప్రభుత్వ విభాగాల నుంచి గుర్తింపు పొందారు. ఆమె నాయకత్వంలో, ఈ విభాగం వివిధ ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందింది. అభివృాఎద్ధికి దోహదపడింది. విభజన తర్వాత ది తెలుగు రికార్డ్స్ ఆఫ్ ఆంధ్రా, మద్రాస్ ప్రెసిడెన్సీని ఆంధ్రప్రదేశ్కు మార్చారు. తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పర్షియన్, ఉర్దూ భాషా రికార్డులకు కేంద్రంగా మారింది. పరిశోధనా సంస్థగా, పండితులకు మార్గనిర్దేశం చేయడానికి ఈ భాషలలో పీహెచ్డీ, నైపుణ్యం కలిగిన హెడ్ అవసరం. డాక్టర్ జరీనా పర్వీన్ అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన పండితురాలు, ఓల్డ్ పర్షియన్ రికార్డ్స్లో నిపుణురాలు. ఇది ఆర్కైవ్స్ 43 మిలియన్ల పత్రాలలో 80 శాతం కలిగి ఉంది. ఆమె అనేక మంది పీహెచ్డీ చేసిన వారికి మార్గనిర్దేశం చేశారు.

# కేసీఆర్ ఇంకా సీఎం అనే భ్రమలోనే మాట్లాడుతున్నారు

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



కొంపల్లి, మేజర్న్యూస్: మాజీ సీఎం కేసీఆర్ తాను ఇంకా సీఎం అనే భ్రమలోనే ఉండి మాట్లాడుతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ఆదివారం వరంగల్లో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు రజతోత్సవ వేడుకల్లా లేవని, కేవలం పనిగట్టుకుని కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై పసలేని విమర్శలు చేశారన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ సిద్ధాంతాలు ఎక్కడా కనబడలేదని, అమరవీరుల జ్ఞాపకాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. వరంగల్ సభలో అక్కడికి వచ్చిన ప్రజలకు గాని, వారి తోటి రాజకీయ నాయకులకు గానీ, పోలీసు యంత్రాంగానికి గానీ ఏమాత్రం గౌరవ మర్యాదలు ఇవ్వకుండా సభను నడిపిన తీరు చూస్తుంటే కేసీఆర్ ఇంకా మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడనే పిచ్చి భ్రమలో ఉండి మాట్లాడినట్లుందని పున్నారెడ్డి ఎద్దేవా చేశారు. ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని విమర్శించేలా బీఆర్ఎస్ సభ ఉందని, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళల గురించి ఏనాడు ఆలోచించలేదని, కేసీఆర్ చివరికి తన కేబినెట్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో కూడా విఫలమయ్యారన్నారు. కేసీఆర్ మాయమాటలను తెలంగాణ ప్రజలు మరోసారి నమ్మబోరని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలనను, సీఎం రేవంతడ్డి పాలనను ఆదరిస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి

**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 57, 336 గల ప్రభుత్వ భూములను కబ్జా చెసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని, డివిజన్ లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు ప్రజావాణి లో సోమవారం ఫిర్యాదు చేశారు. డివిజన్ అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ లు ప్రజావాణిలో జిహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యక్తుల దౌర్జన్యాలు, ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయన్నారు. రాత్రికి రాత్రే ఇండ్లను కూలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. అలాగే అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు వేసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఎల్లమ్మబండ హిందు స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి ప్రజలకు త్వరతగతిన అందుబాటులో తేవాలని అన్నారు. డివిజన్ లో డ్రైనేజ్, మంచినీటి సమస్యలను కూడా పరిష్కరించాలని కమిషనర్ ను కోరామన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని కమీషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో వృత్తి నైపుణ్యాన్ని చాటుకోవాలి

**గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన నర్సింగ్ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ**




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నర్సింగ్ విద్యార్థులు ఎంచుకున్న మార్గంలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ సమాజ సేవలో భాగస్వాములు అయినప్పుడే వృత్తికి న్యాయం చేసిన వారవుతారని పార్లమెంట్ సభ్యురాలు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బైరామాల్ గూడ లోని అవేర్ పొలిటికల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ జనరల్ రాజ్య వర్ధన్ రెడ్డి అధ్యక్షతన అవేర్ కాలేజెస్ ఆఫ్ నర్సింగ్ మరియు ఎం ఎల్ టి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు.విద్యార్థులు వృత్తి నైపుణ్యతను చాటుకునేందుకు అవేర్ పొలిటికల్ ఆర్గనైజేషన్ చైర్మన్ మాధవన్ జీ నెలకొల్పిన అవేర్ గ్లోబల్ ఆఫ్ నర్సింగ్ మరియు ఎం ఎల్ టి విద్యా సంస్థ 50 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఇప్పటికీ 41 అవార్డులు కైవసం చేసుకున్న నిరంతర నిస్వార్థ సేవకులు చైర్మన్ మాధవన్ జీ అని అన్నారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆమె చేతుల మీదుగా నర్సింగ్ పూర్తి చేసుకున్న 40 మంది విద్యార్థులు మరియు 25 మంది ల్యాబ్ టెక్నీషియన్ లకు గ్రాడ్యుయేషన్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అవేర్ పొలిటికల్ ఆర్గనైజేషన్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన కోసం సేవలు అందించడంలో ముందుండే వ్యక్తిలో నేనొక్కడిని అని అన్నారు. నాకు పేరు , అవార్డులు ముఖ్యం కాదని, పేదల సంక్షేమం కోసం ప్రజాసేవ తల పెట్టానని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉగ్ర దాడిని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయంలో అవగాహన లేని రాజకీయ నాయకుల మాటలు నన్ను కలిసి వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి ఆటంకం కలిగించే ఉగ్రవాదాన్ని సమూలంగా తుద ముట్టించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వం ముందుంది అన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి ఇంచార్జ్ ఆచార్య, డైరెక్టర్ సీతారామయ్య, సురేష్ బాబు ,ప్రొఫెసర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్టైల్ మీట్స్ పర్పస్: గ్లోరియస్ మిస్ మిసెస్ ఇండియా, రాయల్ మిస్టర్ ఇండియా

**మూడురోజుల గ్లామర్, ధైర్యం, సేవా కార్యక్రమానికి సిద్ధం కండి!**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : జేసీఐ సికింద్రాబాద్ ప్యారడైజ్ మద్దతుతో, ఎస్ఎస్కె క్రియేషన్స్ ఆధ్వర్యంలో గ్లోరియస్ మిస్ %౮% మిసెస్ ఇండియా, రాయల్ మిస్టర్ ఇండియా, ఏప్రిల్ 29, 30 తేదీలలో సోమాజిగూడ లోని ది పార్క్లో జరగబోతున్నాయి. ఈ కార్యక్రమం కి సంబంధించి కర్టెన్ రైజర్ బేగంపేట లోని ఐఏఎస్ క్వార్టర్స్ బిల్డింగ్ లో ముఖ్య అతిథులుగా ఫౌండర్ అండ్ డైరెక్టర్స్ స్నేహల్ తో పాటు క్రాంతి, సబీనా, రిని, చతుర్వేది ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కేవలం ఒక అందాల పోటీ కాదు ం ఇది ఒక మిషన్. ఉమంగ్ ఫౌండేషన్ మరియు భారత సైన్యంతో కలిసి, ఈ కార్యక్రమం భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పిల్లల కోసం పాఠశాలలను నిర్మించేందుకు నిధులు సమీకరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా ఆ ప్రాంతాల భారత సైనికులు పిల్లలకు, ఇతర చిన్నారులకు విద్య మరియు ఉజ్వల భవిష్యత్తు అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని చతుర్వేది తెలిపారు. పది సంవత్సరాలు పైగా భారతదేశం అంతటా తెలంగాణ జేసీఐ తరపున స్కూల్స్ డెవలప్మెంట్ కోసం వివిధ రకాల కార్యక్రమాలు చేస్తూ మొదటి సారి భారతదేశ సరిహద్దు ప్రాంతాల పిల్లలు విద్య, స్కూల్స్ కోసం ఇవాళ ఇక్కడ కార్యక్రమం నిర్వహించాము అని తెలంగాణ జేసీఐ ప్రెసిడెంట్ చతుర్వేది తెలిపారు. ఎస్ఎస్కె క్రియేషన్స్ ఆధ్వర్యంలో, జెసిఐ సికింద్రాబాద్ ప్యారడైజ్ మద్దతుతో నయన్ ఈవెంట్స్ సంయుక్తం గా ఈ ఫండ్ రైసింగ్ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఫ్యాషన్, ప్రతిభ, మరియు సామాజిక బాధ్యతల సమ్మేళనంగా ఈ కార్యక్రమం నిలుస్తుంది.




# మహతి 5వ వార్షికోత్సవం



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మహతీ సాహితీ కవి సంగమం 5వ వార్షికోత్సవం వేడుకలు రవీంద్రభారతిలో జరిగింది. ఉగాదిని పురస్కరించుకుని కవిసమ్మేళనం నిర్వహించారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాధ నాల వెంకటస్వామి నాయుడు,పొట్లూరి హరిక్రిష్ణ,డా.వైరాగ్యం ప్రభాకర్,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.అడిగొప్పుల సదయ్య, పి.వేణుగోపాలరావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో భద్రతపై అవగాహన, కళారూపాల ప్రదర్శన!



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః పనిప్రదేశంలో భద్రత,ఆరోగ్యం,పర్యావరణ సంరక్షణ ఉండాలని కోరుతూ రవీంద్రభారతిలో సదస్సు జరిగింది. ఈ వేడుకలో పలు ప్రభుత్వ,ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు, అధికారులు పాల్గొన్నారు. పనిప్రదేశంలో భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికుల నుండి పలువురు కళాకారులు పలు స్కిట్స్ ప్రదర్శించి అబ్బురపరిచారు.సమ్మోహనపరచడమే గాక పనిప్రదేశంలో భద్రత ప్రాధాన్యతపై కళారూపాలు సందేశాత్మకంగా ఉన్నాయి.బాహుబలి స్కిట్, తన కూతురు పుట్టిన రోజు హెల్మెట్ పెట్టుకుని వాహనం నడపకపోవడం వల్ల జరిగినప్రమాదాలపై స్కిట్ వేసారు కార్మికులు.రవాణా,రోడ్డు ,భవనాల శాఖ- కార్మిక ,ఉపాధి,శిక్షణ,ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్(ఎఫ్ ఏ సీ)ప్రభుత్వ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ హాజరయ్యారు.నేసినల్‌సేఫ్టీకౌన్సిల్(తెలంగాణ చాప్టర్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్(తెలంగాణ) ఈ సదస్సు నిర్వహించింది. సేఫ్టీ పరికరాలను ,ఆధునిక పరికరాలను అధికారులు పరిశీలించారు.

## ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కాంగ్రెస్ కృషి-అద్దంకి దయాకర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఎన్‌యూఆర్‌ఎంఎస్ , ఎంఎంఎస్ ఎంప్లాయీస్ (గ్రూప్-సి,మెయిల్‌గార్డ్,ఎంటీఎస్ యూనియన్ వార్షిక రెండు రోజుల సమావేశం సుందరయ్యవిజ్ఞానకేంద్రం ,బాగ్‌లింగంపల్లిలో ప్రారంభమైంది. డి.క్రిష్ణ,పి. విద్యాసాగర్‌రెడ్డి,ఎస్‌ఆర్‌ఆనంద్‌రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్‌నేత అద్దంకి దయాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ సంస్థలు బలోపేతంగా ఉండాలనేదే కాంగ్రెస్‌ధ్యేయమన్నారు. ఉద్యోగసంఘాలు వర్ధిల్లాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రపరిధిలో ఉన్న అన్ని డిమాండ్లకు కాంగ్రెస్‌ప్రభుత్వం మద్దతు ఉంటుందని, ఐఎన్‌టీయూసి ఉద్యోగల వెంట ఉంటుందన్నారు.నాగన్న ,మురళి,పాండు పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ కాలనీలోని శ్రీ విజయ గణపతి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు, కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా టీసిఇఐ - స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం

## శక్తి మనదే...స్ఫూర్తి మనదే : మహిళా శక్తికి తిరుగులేదన్న మంత్రి సీతక్క



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహిళలు తలచుకుంటే అసాధ్యాలు కూడా సులభ సాధ్యాలవుతాయని, అందుకు ఎందరో మహిళల విజయాలు మన కళ్ల ముందే నిదర్శనంగా నిలుస్తున్నాయని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఇవెంట్స్ ఇండస్ట్రీ (టీసిఇఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక 7 ఎడిషన్ స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కార్యక్రమం సోమవారం మాధాపూర్‌లోని హెచ్‌ఐసిసిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క స్త్రీ శక్తి అవార్డుల ప్రధానోత్సవాన్ని ప్రారంభించారు. స్త్రీశక్తి అవార్డులకు ఎంపికైన వారికి అవార్డులను బహుకరిస్తూ మంత్రి సత్కారం చేశారు. మహిళ సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ముఖ్యంగా ఇందిరా మహిళ శక్తి పథకం వంటి వాటి గురించి ప్రస్తావించారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అన్ని విధాలుగా తాము ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక





సృజనాత్మక పరిశ్రమలు శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ స్త్రీ శక్తి అవార్డ్స్ వంటి కార్యక్రమాలు మహిళలు ఉన్నత స్థానాల్లోకి రావడానికి దోహదపడతాయని చెప్పారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ గ్రామీణ మహిళా ఉద్దీపనకర్తల గుర్తింపులో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని అన్నారు. టీసీఇఐతో కలిసి సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఈవెంట్ మేనేజర్లుగా శిక్షణ ఇవ్వడం ప్రారంభించినట్లు చెప్పారు. టీసీఇఐ అధ్యక్షుడు బలరాం బాబు, స్త్రీ శక్తి అవార్డ్స్ కన్వీనర్ మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు విశాలరెడ్డి మాట్లాడుతూ, స్టీ శక్తి వేదిక మరింత విస్తరిస్తోందని, భవిష్యత్‌లో మహిళల పాత్రను మరింత విస్తృత పరిచేలా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని వివరించారు.

ఈకార్యక్రమంలో ప్రత్యేక, గౌరవ అతిథులుగా తెలంగాణ టూరిజంకు చెందిన ప్రకాశ్ రెడ్డి (ఐపీఎస్ ), టూరిజం శాఖ డైరెక్టర్, జడ్. హనుమంత్ కొండిబా (ఐఎఎస్ ), కింగ్‌డమ్ ఆఫ్ లెసోతో హానరరీ కాన్సుల్, సురత్ సింగ్ మల్హోత్రా, హెచ్‌వైఎస్‌ఇఎ అధ్యక్షుడు ప్రశాంత్ నదేండ్ల, ఫిక్కి చైర్‌పర్సన్, ప్రతిభా కుందా, యునైటెడ్ వే హైదరాబాద్ చైర్‌పర్సన్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కిరణ్మయి పెమ్మసాని పెండ్యాల,ఫీనిక్స్ గ్రూప్, ఎవిపి డిజైన్ విభాగంకు చెందిన హర్షిత అట్లూరి, రైనా సోషల్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీతా వర్మలు కూడా హాజరయ్యారు.

**4 విభాగాల్లో 50 మంది అవార్డు గ్రహీతలు వీరే..** అసాధారణ మహిళలకు అందించే స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కోసం దేశవ్యాప్తంగా 250 మందికి పైగా మహిళలు దరఖాస్తు చేయగా 4 విభాగాల్లో 50 మంది మహిళలు ఎంపికయ్యారు: అత్యున్నత గౌరవమైన స్త్రీ రత్న, స్త్రీ మూర్తి, స్త్రీ శక్తి, ప్రత్యేక మహిళా విభాగం అవార్డును అందజేశారు. దేశవ్యాప్తంగా 15 ఏళ్లకు పైగా హాస్పిటాలిటీ, సృజనాత్మక కళలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళా ప్రముఖులు రాజనీ నాయర్ డెబ్, మాలిని దివాకల, పుష్ప భాస్కర్, వాణి తమ్మయగారి, మాలిని ఎల్. నరసింహన్‌లకు స్త్రీరత్న అవార్డులకు ఎంపికయ్యారు.

**సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలపై ఫ్యానల్ చర్చలు..** సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలుపై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. ఆక్టోపస్ గ్రూప్ సిఇఒ రాహుల్ రెడ్డి మోడరేట్ చేసిన ఈ చర్చలో నిఫ్ట్ డైరెక్టర్ మాలిని దివాకల, కూచిపూడి నర్తకి నటి సంధ్య రాజు, పల్ప్ కాస్మెటిక్స్ వ్యవస్థాపకురాలు దీప్తి అలపాటి,న్యూస్‌మీటర్ ఎడిటర్ కోరినా ఎనెట్ సువార్స్, పింక్ పాగ్డీ వ్యవస్థాపకురాలు ఫర్హా కుదారి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సృజనాత్మక రంగాల్లో మహిళలు ఎదగడానికి ఉన్న అవకాశాలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ ద్వారా సామాజిక మార్పు సాధించగల సామర్థ్యంపై ప్రధానంగా చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో మహిళా వ్యాపారులకు చెందిన 20కిపైగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రెసిడెంట్ బలరామ్ బాబు, రవి బూర, జనరల్ సెక్రటరీ, రామ్ ముప్పన, జాయింట్ సెక్రటరీ, తౌఫిక్ మహమ్మద్, ట్రెజరర్, వర్టికల్ అసోసియేషన్ అధ్యక్షులు, స్త్రీ శక్తి కో-కన్వీనర్లు ప్రభా చౌదరి, వందన రాజా, దీప్తి జై సంజూ, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# తెలంగాణ తల్లి సోనియా గాంధీ

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రవిశేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ తెచ్చింది... ఇచ్చింది సోనియాగాంధీ అని ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారం కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పరిష్కారం చేసిందని ఇది యావత్ భారతదేశం గుర్తించిందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి రవిశేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం వెంగళరావు నగర్ కాలనీలో సోనియా గాంధీ చిత్రపటానికి డాక్టర్ రవిశేఖర్ రెడ్డి పాలాభిషేకం చేసారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా అభివర్ణించడం సరి కాదని సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, సిఎం రేవంత్‌రెడ్డి న్యాయకత్వంలో తెలంగాణ దిశ మారుతుందని, యావత్ ప్రపంచం తెలంగాణ వైపు చూస్తుందని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు
- జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజావాణికి 67 అర్జీలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు అధికారులకు సూచించారు.సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 67 వినతులు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 33, ట్యాక్స్ సెక్షన్ 9, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాలకు 3 చొప్పున , అడ్మినిస్ట్రేషన్, శానిటేషన్, ఫైనాన్స్ విభాగాలకు రెండు చొప్పున హెల్త్, విజిలెన్స్, ఎలక్షన్స్, యు .బి.డి, లేక్స్, వెటర్నరీ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి.జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 113 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 42, శేరిలింగంపల్లి జోన్ లో 12 , ఎల్బీనగర్ జోన్ లో 11, సికింద్రాబాద్ జోన్ లో 40, చార్మినార్ జోన్ లో 5, ఖైరతాబాద్ జోన్ లో 3 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు చంద్రకాంత్ రెడ్డి,సరోజ , వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి రావు, రఘు ప్రసాద్, గీతా రాధిక, సత్యనారాయణ, అడిషనల్ సి సీ పీ లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కైదమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను ఇరిగేషన్, జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృా ఎద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కైదమ్మ కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృాఎద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, జలమండలి అధికారులు మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము, నాయకుడు సుదేశ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం, పరిధి నుండి జర్నలిస్టులను మినహాయించాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం 2023 అమలులోకి వస్తే, జర్నలిస్టులు రాసే, ప్రచురించే హక్కు కోల్పోతారని నేషనల్ క్యాంపెయిన్ ఫర్ పీపుల్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సభ్యులు అంజలి భారద్వాజ్, అమృత జోహ్రీ, రాకేశ్ దుబ్బుడు అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, సమాజానికి సంబంధించిన అంశాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే జర్నలిస్టుల హక్కులకు ఎదురయ్యే ప్రమాదాల గురించి వివరించారు. చట్టం ప్రకారం, జర్నలిస్టులు వ్యక్తిగత సమాచారం సేకరించటం, సేకరించినా, సంబంధిత వ్యక్తుల అనుమతి లేకుండా ఆ సమాచారాన్ని ఏ రూపంలోనూ ప్రచారం చేయలేని స్థితి ఉంటుందని అన్నారు. మొదట ఉన్న చట్టం ముసాయిదాల్లో జర్నలిస్టులకు మినహాయింపు ఉండగా, పార్లమెంట్ లో పాస్ అయిన బిల్లులో మినహాయింపు ఇవ్వలేదు. అందువల్ల జర్నలిస్టులు తమ బాధ్యతల నిర్వహణ లో భాగంగా వ్యక్తిగత డేటాను సేకరించడం, ఉపయోగించడం కష్టతరం అవుతుందని వక్తలు అన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే దాదాపు రూ. 500 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వారు చెప్పారు. ఇది చిన్న చినిన్న వార్త సంస్థలకు కష్టంగా మారుతుంది. అంతేకాకుండా, ఏ సంస్థకు మినహాయింపు ఇవ్వగలం అనేది పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నించే మీడియా సంస్థలు, స్వతంత్ర జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేయడానికీ, ప్రభుత్వం మద్దతు తెలిపే మీడియా సంస్థలకు మినహాయింపులు ఇవ్వడానికీ ఇది వాడుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

పరిశోధనాత్మక జర్నలిజం తరచూ పెద్ద మొత్తంలో వ్యక్తిగత డేటాను సేకరించడం, విశ్లేషించడం మీద ఆధారపడుతుంది. %ఙూణూ% చట్టం వల్ల ఈ ప్రక్రియ కష్టతరం అవుతుంది, ఎందుకంటే డేటా ప్రిన్సిపల్ సమ్మతి తిరస్కరించవచ్చు. ఇది అవినీతి, కుంభకోణాలను బయటపెట్టే జర్నలిస్టుల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రముఖ వార్తా సంస్థల సంపాదకుల బృందమైన ఎడిటర్స్ గిల్డ్ కూడా చట్టంలోని కొన్ని సెక్షన్లపై అభ్యంతరాలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని, కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని చెప్పారు. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా 130 మంది ఎంపీల సంతకాలతో లేఖ రాశాయని తెలిపారు. అయితే ప్రభుత్వం దీనిపైనా స్పందించలేదని వారు చెప్పారు. ఈ చట్టం వల్ల జర్నలిస్టులకే కాకుండా, సమాచార హక్కు చట్టం (%=×%) కోసం పనిచేసే వ్యక్తులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, అధికారుల వ్యక్తిగత సమాచారాన్ని పొందడాన్ని కూడా ఇది కఠినతరం చేస్తుందని వివరించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆర్. రవికాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు సి. వనజ, కార్యవర్గ సభ్యులు వి. బాపు రావు, పద్మావతి, తిగుళ్ల శ్రీనివాస్ మరియు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండిస్తూ కుషాయిగూడ టూవీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ



కాప్రా, మేజర్ న్యూస్: ఉగ్రవాదం నశించాలని కాశ్మీర్లోని ఫెల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ కుషాయిగూడ టూవీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆటో మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాధికా క్రాస్ రోడ్ నుంచీ ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్ వరకు శాంతి ర్యాలీనీ నిర్వహించారు. భారత పర్యాటకులపై కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగాఖబడ్దార్ పాకిస్థాన్ ఖబడ్దార్, భారత్ మతాకి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం మృౄఎతుల ఆత్మకు శాంతి కలగాలని, దుఃఖంతో విలపిస్తున్న మృౄఎతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ టూవీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుద్ధుడు,యస్ కే చంటి,భేతాళ క్రిష్ణ, బుల్లెట్ భాష,మహేష్,శ్రీనివాస్,శ్రీకాంత్, మోహన్, కౄఎష్ణా, శివ,సురేష్,ప్రభాకర్ చారి,రాంబాబు,ఆటో మొబైల్ అసోసియేషన్ సంతోష్,ప్రదీప్, శ్రీను, రవి, నాగరాజు ,శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆరోగ్య భీమా రంగంలో ఫ్యూచర్ జనరలి ప్రవేశపెట్టిన ఏఐ ఆధారిత హెల్త్ షీల్డ్ అడ్వైజర్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారత ఆరోగ్య బీమా రంగంలో వినూత్న మార్పుకు శ్రీకారం చుట్టిన ఫ్యూచర్ జనరలి ఇండియా ఇన్సూరెన్స్ సంస్థ శనివారం నగరంలో ఏఐ ఆధారిత 'హెల్త్ షీల్డ్ అడ్వైజర్'ను ప్రారంభించినట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్, కస్టమర్ ఇంపాక్ట్ ఆఫీసర్ రుచికా వర్మ వెల్లడించారు, పరిశ్రమలోనే మొట్టమొదటి సాంకేతిక ఆవిష్కరణగా నిలిచిన ఈ సాధనం వ్యక్తుల వయస్సు, ఆరోగ్య అలవాట్లు, జీవనశైలి వంటి అంశాల ఆధారంగా వారికి తగిన బీమా కవరేజీ మొత్తాన్ని నిర్ణయించేందుకు సమగ్ర మార్గనిర్దేశం చేయడం లక్ష్యంగా రూపొందించబడిందని వివరించారు, భారతదేశంలో సుమారు 73 శాతం మంది తగిన ఆరోగ్య బీమా రక్షణ లేకుండా ఉన్న నేపథ్యంలో, వైద్య ఖర్చుల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు ప్రజలను ఆర్థికంగా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు, ఈ విస్తృతమైన సమస్యకు సమాధానంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన బీమా సిఫార్సులను అందించేందుకు జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తున్నామని వివరించారు, వినియోగదారులు తమ వ్యక్తిగత సమాచారం ఆధారంగా సరళమైన ఇంటర్ఫేస్ ద్వారా ప్రశ్నలకు సమాధానమిస్తూ తగిన ప్లాన్ ఎంపిక చేసుకునే వీలుతో, ఈ హెల్త్ షీల్డ్ అడ్వైజర్ వినియోగదారులకు పూర్తి అవగాహనతో కూడిన నిర్ణయాలను తీసుకునే అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు, ప్రస్తుతం దేశంలో ఆరోగ్య బీమా సంస్థలు తగిన కవరేజీ ఎంపికలో వ్యక్తిగత అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా సాధారణ పాలసీలను అందించడమే ప్రధానమైన

FUTURE GENERALI
TOTAL INSURANCE SOLUTIONS

లోపంగా మారిందని విశ్లేషిస్తూ, ఫ్యూచర్ జనరలి ప్రవేశపెట్టిన ఈ కొత్త సాధనం వినియోగదారుల అనుభవాన్ని మరింత వ్యక్తిగతీకరించి, ఆరోగ్య బీమా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచే దిశగా కీలకమైన అడుగుగా నిలిచే అవకాశం ఉందని స్పష్టం చేశారు, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు అంతకంతకు పెరుగుతున్న ఈ సందర్భంలో, సరైన బీమా కవరేజీ ఎంపికను నిర్దేశించడంలో హెల్త్ షీల్డ్ అడ్వైజర్ సమర్థవంతమైన సాధనమని అభిప్రాయపడ్డారు, ఫ్యూచర్ జనరలి సంస్థ తన కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో నూతన సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేసి, ఆరోగ్య బీమా రంగానికి కొత్త దిశను సూచించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు, ఈ విధంగా వినియోగదారుల ఆరోగ్య అవసరాలను తీరుస్తూనే, భవిష్యత్ అవసరాలను ముందస్తుగా గుర్తించి సరైన బీమా ప్రణాళికను ఎంపిక చేయగల సామర్థ్యాన్ని అందించేందుకు హెల్త్ షీల్డ్ అడ్వైజర్ కీలక భూమిక పోషించనున్నదని పేర్కొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హోప్ ఆఫ్ హంగర్ సంస్థ ఓ నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచి, తన చదువుకు ఆటంకం కలగకుండా ఆర్థిక సహాయాన్ని అందించిందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆ సంస్థను కొనియాడారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 92లో చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్న కరుణాకర్ కుమార్తె ఉషారాణికి మల్లారెడ్డి కాలేజ్ లో ఎం.బి.ఎ సీట్ వచ్చింది కానీ తల్లితండ్రులు కాలేజ్ బస్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని స్థానిక నాయకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృౄఎష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారికి సమస్యను వివరించి తగిన సాయం చేయాలని కోరగా, హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు విద్యార్థినికి కాలేజ్ బస్ ఫిజు నిమిత్తం నలభై వేల రూపాయల చెక్ ను సోమవారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద విద్యార్థిని చదువుకు ఇబ్బంది రాకుండా ఆర్థిక సహాయం చేసిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకి ప్రత్యేక కృౄఎతజ్ఞతలు తెలియచేసారు. హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృౄఎష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నానని అన్నారు. మానవతా దృౄఎక్పథంతో హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు స్పందించి ఆ విద్యార్థిని చదువుకు ఎటువంటి ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో కాలేజ్ బస్ ఫిజు చెల్లించారని తెలిపారు. పై చదువలకు ఆటంకం కల్గకుండా, ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృౄఎషి చేస్తానని విద్యార్థికి చెప్పడం జరిగినది. మంచిగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాందించి, ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు. మంచి భవిష్యత్తును ఏర్పరచుకొని ఉన్నంతలో స్థిరపడి మరొకరికి సాయం అందించే విధంగా కృౄఎషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ విద్యార్థి ఉషారాణిని ఆశీర్వదించడం జరిగినది. విద్యార్థి, కుటుంబ సభ్యులు కళాశాల బస్సు ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారికి, ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు ప్రత్యేక కృౄఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, వాలి నాగేశ్వరరావు, మోజెస్, తిరుపతి, హోప్ ఆఫ్ హంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎన్.ఆర్ విజెఐఈటీలో ముగిసిన శిక్షణా కార్యక్రమం





నిజాంపేట్ మేజర్ న్యూస్ :రహదారుల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో జియోసింథెటిక్స్ వినియోగం పేరిట అయిదు రోజుల పాటు జరిగిన నైపుణ్యాభివృౄఎద్ధి శిక్షణా కార్యక్రమం వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో విజయవంతంగా ముగిసింది. సోమవారం న్యూఢిల్లీలోని సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖలోని నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్ మిషన్ సంయుక్తంగా తమ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తమ తమ రంగాలలో నిష్ణాతులైన శిక్షకుల ప్రమేయం కలిసికట్టు అభ్యాసానికి మార్గదర్శకమయిందని నిర్వాహకులు తెలిపారు. రహదారుల మౌలిక సదుపాయాల కల్పనలో జియోసింథెటిక్ పదార్థాల రూపకల్పన, పరీక్ష, వినియోగం, పనితీరు అంచనాకి సంబంధించిన వివిధ అంశాలను సమగ్రంగా చర్చించిన నిపుణుల ప్రసంగాల సమాహారంగా సాగిన ఈ శిక్షణా కార్యక్రమంలో 118 మంది బి.టెక్. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సి ఎస్ ఐ ఆర్, సి ఆర్ ఆర్ ఐ నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు, ఐఐటి హైదరాబాద్, ఎన్ఐటి వరంగల్, ఇతర ప్రఖ్యాత విద్యాసంస్థల నుండి అధ్యాపకులు, జియోటెక్స్టైల్ పరిశ్రమ నిపుణులు తమ తమ అనుభవాలను ఉటంకిస్తూ వెలువరించిన పాఠాల ద్వారా ఆచరణాత్మక పరిజ్ఞానన్ని తమకందించారని విద్యార్థులు కృౄఎతజ్ఞతలు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య డా. కె. రాముజీ, ఆచార్య డా.ఎ. రమేష్, కళాశాల సంచాలకులు డా. బి. చెన్నకేశవరావు, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డా.సి.డి. నాయుడు, విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, డా. కె. రవీందర్ చీఫ్ సైంటిస్ట్ అండ్ హెడ్, ఐఎల్ డివిజన్, డా.జి. భరత్, డా. పి.ఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొని శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు.

# హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి









శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృాఎతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృాఎతులకు ఘన నివాళులు అర్పించారు. గోపి నగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీ బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృాఎతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్య పై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్సుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్ లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

# రాజరాజేశ్వరి కాలనీలో ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తున్న చిరు వ్యాపారస్తులు

## పట్టించుకోని అధికారులు






కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలోని 100 ఫీట్ల రోడ్డులో వ్యాపారస్తులు రోడ్ల మీద ఫుట్పాత్లపై అక్రమంగా వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ వాసులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజరాజేశ్వరి కాలనీ అన్నారు.ఈ సందర్భంగా 100 ఫీట్ల రోడ్డులో వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్ సమస్యలకు కారకులవుతున్నారు.దీంతో ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. వ్యాపారస్తులు రోడ్ల పక్కన అక్రమంగా ఫుట్ పాత్ కబ్జా చేయడం,ట్రాఫిక్ జాం చేయడంతో , ధూమంతో గాలి కాలుష్యం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు, వాహనదారులు అంటున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారాలు తొలగించి ట్రాఫిక్ నియంత్రణ మెరుగుపరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు.... శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన కొమిరిశెట్టి సాయిబాబా



మాదాపూర్,మేజర్ న్యూస్ : వరంగల్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళా కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, సోషల్ మీడియా వారియర్స్ కు, ప్రతి ఒక్కరికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో ఇంతే చురుకుగా పాల్గొంటారని ఆశిస్తూ అందరికీ తన హృాఎదయ పూర్వక కృాఎతజ్ఞతలు తెలిపారు.

# అంబర్‌నగర్‌లో ఆగని అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, అంబర్ నగర్‌లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుంది. స్థానిక బీఆర్ఎస్ షాడో నాయకుల అండ దండలతో అక్రమ నిర్మాణాలు, ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఫిర్యాదులపై అంబర్ నగర్ లో వెళితే స్థానిక సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు అధికారులను సైతం ఇటుపక్క రావద్దని ఎవరన్నా వస్తే ఎమ్మెల్యే ఆఫీస్ నుండి అధికారులకు ఫోన్లు చేయిస్తూ బెదిరిస్తున్నారని ఒక అధికారులు చెప్పడం గమనార్హం. అదే నాయకుడు ముందే నిర్మాణదారుల వద్దకు వెళ్లి అన్ని నేనే దగ్గరుండి చూసుకుంటానని వారి దగ్గర డబ్బులు వసూలు చేసుకొని ఎవరన్నా వస్తే ఎమ్మెల్యే పేరు లేకపోతే వాళ్ల సంబంధీకుల పేర్లు చెప్పి పబ్బం గడుపుతూ తున్నారని స్థానికులు చెపుతున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు అంబర్ నగర్‌లో అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అదరహో అనిపించిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్

## ముఖ్య అతిథులుగా హాజరైన నటి,నిర్మాత సుమయా రెడ్డి,డాక్టర్ ప్రీతి రెడ్డి

## హై బిజ్ టీవీ – ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఆధ్వర్యంలో, ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఐస్ క్రీమ్ లవర్స్ అంతా ఒక్క చోట చేరారు. కళ్ళకు గంతలు కట్టుకుని ఐస్ క్రీమ్ రుచి చూసి..దాని ఫ్లేవర్ చెప్పేందుకు పోటీ పడ్డారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని నెక్స్ట ప్రీమియా మాల్ సందడిగా మారింది. హై బిజ్ టీవీ, ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఆధ్వర్యంలో,జరిగిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ లో ఈ దృాఎశ్యం కనిపించింది. పోటీదారులు, వీక్షకులు కలిపి 1000 మందికి పైగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హై బిజ్ టీవీ గతంలో ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ రెండు ఎడిషన్లను దిగ్విజయంగా చేపట్టింది. ఈ సారి మూడో ఎడిషన్ కూ అద్భుత ఆదరణ లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నటి, నిర్మాత సుమయా రెడ్డి, డాక్టర్ ప్రీతి రెడ్డి (వైస్ ఛైర్ పర్సన్ – మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్) హాజరయ్యారు. ప్రముఖ ఆర్జే శేఖర్ బాషా.. నటి, బిగ్ బాస్ 5 కాంటెస్టెంట్ శ్వేతా వర్మ, ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ – హై బిజ్ టీవీ తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ – హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. **విజేతల వివరాలు:** ★ లక్ష రూపాయల క్యాష్ ప్రైజ్: శృాఎతి, ★ 50 వేల రూపాయల క్యాష్ ప్రైజ్: విధాత్రి ★ 25 వేల రూపాయల క్యాష్ ప్రైజ్: యశస్వి , వీరితో పాటు 25 మంది లక్కీ డ్రా విజేతలను కూడా ఎంపిక చేసి బహుమతులు ఇచ్చారు. ఐస్ క్రీం అనేది లైఫ్ లో బెస్ట్ పార్ట్ అని డాక్టర్ ప్రీతి రెడ్డి తెలిపారు. సంతోషంలో ఉన్నా.. ఎంజాయ్ చేయాలనుకున్నా ఐస్ క్రీం అందుకు అందుబాటు లో ఉంటుందని చెప్పారు. దీన్ని తినేందుకు ప్రత్యేకమైన కారణాలు అక్కర్లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందని తెలిపారు. అలాంటి వారికి ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ చాలా నచ్చుతాయని చెప్పారు. ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ ను నిర్వహించిన హై బిజ్ టీవీ, ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ను అభినందించారు . ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ ఈవెంట్ ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. వెన్యూలో ఐస్ క్రీం స్టాల్స్ తో పాటుగా ఫుడ్ కోర్ట్స్ ఏర్పాటు చేశారు. ఈవెంట్ కు వచ్చిన వారికి అక్కడ కావాల్సినంత వినోదం దొరికింది. కుటుంబంతో సరదాగా ఒకరోజు గడిపేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడింది. ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ అద్భుతంగా ఉందని హాజరైన కాంటెస్టెంట్స్ చెప్పారు. కళ్లకు గంతలు కట్టుకుని ఐస్ క్రీం టేస్ట్ చేసి ఫ్లేవర్ చెప్పడం కొత్తగా అనిపించిందని తెలిపారు. వినూత్న కార్యక్రమాల నిర్వహణలో హై బిజ్ టీవీ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. భవిష్యత్ లో ఇలాంటి మరిన్ని ఈవెంట్స్ నిర్వహించాలని కోరారు.

# రక్త దాతలకు కృతజ్ఞతాభివందనాలు

## మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు తలసేమియా భాదితుల కోసం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ సేవా కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తు తమ వంతు సామాజిక సేవ నిర్వహిస్తున్న రక్త దాతలకు సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ కృతజ్ఞతాభివందనములు తెలిపారు. రక్తం అందక ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని రక్తం అందక ప్రాణాలు పోయే పరిస్థితి నుంచి బయలపడాలని ఆయన ఆకాంక్షించారు. ఆపదలో రక్తం కావాలనుకున్న వారు 9885123131 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తన వంతు సహాయ సహకారం అందిస్తానని రక్తం అందించే ఏర్పాటు చేస్తానని శంకర్ తెలిపారు. రక్త దాతలు తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి రక్తం అందించడం పట్ల శంకర్ సంతోషం వ్యక్తం చేశారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా చాలా మందిలో సేవా గుణం పెరుగుతుందని ఆపదలో ఉన్న వారికి సహకారం అందించాలనే ఆకాంక్ష పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సాయి గార్డెన్స్ కాలనీ అధ్యక్షులు డా. వి గన్న, ఏ రమేష్‌బాబు, సంతోష్, వెంకటేశ్వర్లు, దుర్గ, చేపూరి సునీత, యోగిత, సందీప్, బన్ని, రెడ్ క్రాస్ వైద్య బృందం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆకుల సౌజన్యకు పీహెచ్‌డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఆకుల సౌజన్యను పీహెచ్డీ వరించింది.బయోఇన్ఫర్మేటిక్స్ మెథడాలజీ, ఇన్ విట్రో ఫార్మకోలాజికల్, ఇన్ వివో టాక్సికాలజికల్ మూల్యాంకనం ద్వారా క్యాన్సర్ వ్యతిరేక సీసం గుర్తింపుపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సౌజన్య అధ్యయనం క్యాన్సర్ చికిత్స యొక్క క్లిష్టమైన ప్రపంచ సవాలును పరిష్కరిస్తుందన్నారు. అధిక విషపూరితం, ఉద్భవిస్తున్న ఔషధ నిరోధకత వంటి ప్రస్తుత చికిత్సల పరిమితులను గుర్తించి, ఆమె అధ్యయనం ఇంటిగ్రేటెడ్ ఇన్-సిలికో, ఇన్-విట్రో విధానం ద్వారా నూతన యాంటీ కాన్సర్ సమ్మేళనాల గుర్తింపు, మూల్యాంకనంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఈ పరిశోధన 2-బ్యూటైల్-3-(3,5-డయోడో-4-హైడ్రాక్సీబెంజాయిల్) బెంజోఫ్యూరాన్ యొక్క ఆశాజనకమైన క్యాన్సర్ వ్యతిరేక అభ్యర్థి సామర్థ్యాన్ని ప్రధానంగా సూచిస్తుందన్నారు. తక్కువ విషపూరితం, బలమైన కణ మరణం (అపోప్టోటిక్) కార్యకలాపాలను ప్రదర్శిస్తుంది, మరింత ప్రభావవంతమైన, సురక్షితమైన చికిత్సల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తోందని తెలిపారు. డాక్టర్ సౌజన్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ సౌజన్య విజయం అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు.

## విశ్వ శాంతి కోసం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శత్రుం జయ మహత్తర క్రతువు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలో నెలకొన్న తీవ్రవాదుల దాడి అనంతరం నెలకొన్న భయంకర అనిశ్చిత వాతావరణం, దేశ బధ్రత కోసం వనస్థలిపురం శారదానగర్ కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మూల మంత్రంతో అభిషేకం, సంపుటి కరణ, దేశ శ త్రు సంహారం కోసం శత్రుం జయ అను మహత్తర క్రతువు వేద పండితుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొని దేశ బధ్రత, దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించడం మంచి నిర్ణయం అని దేశ రక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటి యజ్ఞ భగవాన్ సి.వి సుబ్బారావు, చక్రవర్తుల శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, వారణాసి లక్ష్మీనాగేశ్వర్‌రావు, లక్ష్మి వీరన్న, ప్రసన్నాంజనేయులు, విఆర్‌కె మనుమంతరావు, పండితులు విఠలేశ్వర శర్మ, రాఘువేంద్ర శర్మ, డా. శిరిపురపు అప్పారావు, కిశోర్‌కుమార్, రాజేశ్వర్‌రావు, ఆర్.క్రసాద్, జెవిఆర్‌కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులతో ప్రభుత్వం చర్చలు జరపాలి: వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న అంబేద్కర్ వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు ధర్నా చేస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రాంతానికి వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి వచ్చారు. ధర్నాలో ఉన్న కాంట్రాక్టు అధ్యాపకులకు తన సంఘీభావాన్ని ప్రకటించారు. వారి న్యాయమైన డిమాండ్లను, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని వీసీ ప్రొ ఘంటా చక్రపాణి హామీ ఇచ్చారు. ప్రొ. చక్రపాణి మాట్లాడుతూ కాంట్రాక్టు అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారితో చర్చలు జరపాలని సూచించారు. వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని ప్రభుతవానికి సూచించారు. డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘము అధ్యక్షుడు డా. కె. అవినాష్, ప్రధాన కార్యదర్శి డా. ఎం. కిషోర్,




సలహాదారులు డా. కె యాదగిరి, డా. కాసం విజయ్, ఉపాధ్యక్షురాలు కె. ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి డా. పి. రాధాకృష్ణ, కోశాధికారి డా. వై. కుమార్, కాంట్రాక్టు అధ్యాపకులు డి. కోటేశ్వర రావు, డా. పడాల లక్ష్మణ్, డా. సునీల్ కుమార్, డా.విజయ ఉష్రశీ , డి శ్రీవేణి, డా. అరుణ సిద్ధాంతి, డా. కురుమేటి దయాకర్, నర్సయ్య భట్టు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడికి ఘన నివాళులు

★సహచర ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించిన ఉద్యమనేత, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉధ్యమకారుడు కాటంగౌడ్ అనారోగ్యంబారినపడి ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు సోమవారం మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ మలిదశ ఉధ్యమనేత, టిపిసిసి అధికార ప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, మసున విష్ణనేత, వివిధ గ్రామాల మలిదశ ఉధ్యమకారులతో కలిసి కాటంగౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కాటంగౌడ్ కుటుంబీకులను ఓదార్చి అధైర్యపడవద్దు అండగా తామున్నామని భరోసానిచ్చారు. నివాళులర్పించినవారిలో బాలాజీసింగ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, మసున విష్ణునేత, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ మండల కన్వీనర్ సామల నిరంజన్‌గౌడ్, నాయకులు ఎర్కలి శివగౌడ్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): వేసవి కాలంలో యువత కోసం ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంటుల నిర్వహణ కొనసా గుతుంది. ఇందులో బాగంగానే పట్టణంలోని న్యూ బాగ్యనగర్ కాలనీ, ఆనంద్ కాలనీ, ప్రశాంత్ కాలనీ, ఈశ్వర్ కాలనీ, శిల్పారామం కాలనీల్లో ఉన్న యువత కోసం ఆవుల శ్రీశైలం సహకారంతో కాలనీ వాసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ క్రీడా పోటీలను షాద్‌నగర్ న్యాయవాద బార్ అసోషియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, స్థానిక మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజుతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, మంచి శరీర దారుఢ్యం సొంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంతయ్య, శ్రీనివాస్, కుమ్మరి శ్రీశైలం, వెంకటరమణ, మహేందర్, శేఖర్, శ్రీనివాస్, నర్సింలు గౌడ్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పహల్గామ్‌లో అమరులైన వారికి కొవ్వొత్తులతో ర్యాలీ




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 28): జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదులు హిందువులపై అమానుషంగా దాడి చేసి చంపిన అమరులైన వారికి ఆర్యవైశ్య సంఘం నేతృతంలో కొవ్వొత్తుల ర్యాలీ తో నిరసన తెలియజేశారు. బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు మీర్ పేట్, బడంగ్ పేట్, జల్ పల్లి నాదర్గుల్ సంఘ కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య బంధుమిత్రులతో జమ్ము కాశ్మీర్లో పహాల్గంలో ఉగ్రవాదులు అమానుషంగా దాడి చేసి చంపినందుకు అమరులైన భారతీయులకు సంతాపం తెలియజేస్తూ ఆర్మీ జవాన్లకు మద్దతు తెలియజేస్తున్నట్లు కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బంధుమిత్రులు మహిళలు పలువురు తదితరులు పాల్గొన్నారు.